AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY








epaper.aakshitha.com
సంపుటి : 15 సంచిక : 196
akshithanews akshithatelugudaily
మంగళవారం 13, మే 2025
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్


## బిఆర్ఎస్, బిజెపిలు
# రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు.

వార్త 2లో

## అప్పులపై శ్వేతపత్రం
# విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవపెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు

వార్త 2లో

## దిగజారి మాట్లాడుతున్న
# ఈటెల

- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- భాషను మార్చుకోవాలని సూచన



మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు.

వార్త 2లో

## జీసీసీ హబ్‌గా
# హైదరాబాద్

- తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ
- ఏడాదిన్నరలో 3 లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



వార్త 2లో

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో
# సిఎం రేవంత్ భేటీ

ఆర్టీ కమిషన్ల నియామకం..
అందాల పోటీలపై వివరణ

వార్త 2లో





వార్త 2లో

# నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

**సిపిఆర్వోగా ఆయోధ్యరెడ్డికి అవకాశం**

ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది.

## ఖబర్దార్ పాక్...
# చీల్చి చెండాడుతాం

- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం



వార్త 2లో



# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి
పాక్‌లో పౌరులకు నష్టం కలగుండా దాడులు
ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి

వివరాలు 4లో..

# బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే

### ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు

### వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు

### మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ-రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

# అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో

### లక్షా 75 వేల ఎకరాలను కుదవపెట్టే యత్నంలో సిఎం

### మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజ్‌లో తాకట్టు-పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్సేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

# హరీష్ రావు, కవితలను సాగనంపే యత్నం

**హైదరాబాద్,**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు- దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీ-ఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు. కరివేపాకులా కవితను బీఆర్ఎస్‌లో చూస్తున్నారని విమర్శించారు.

# దిగజారి మాట్లాడుతున్న ఈటెల

## మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భాషను మార్చుకోవాలని సూచన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్ కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సిఎం రేవంత్ భేటీ

### ఆర్టీ కమిషన్ల నియామకం..

### అందాల పోటీలపై వివరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీసీసీ హబ్‌గా హైదరాబాద్

### తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

### ఏడాదిన్నరలో 3 లక్షల కోట్ల పెట్టుబడుల

### లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన

### ఐటి కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

**హైరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

### జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ

### బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

కిషన్‌గంజ్ పేరుతో జిన్నారం మదర్సాలో ఉంటున్నది ఎవరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారని ఆరోపించారు. జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం మదర్సాపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డీవోపీటీకి ఫిర్యాదు చేస్తానని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. రేవంత్ ప్రభుత్వం దేశ ద్రోహులకు మద్దతు ఇస్తుందా అని ప్రశ్నించారు. ఒక ఎంపీగా అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. జిన్నారం మత ఘర్షణలో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తలను సోమవారం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహారిస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు.

# నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

### సిపిఆర్వోగా అయోధ్యరెడ్డికి అవకాశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడుగురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన పీవీ శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్టు కాగా.. యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మొహిసిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆలస్యంపై సుప్రీంకోర్టు 2025 జనవరిలో ఆందోళన వ్యక్తం చేసి, నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చే సేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను రాష్ట్ర సర్కారు రాజ్‌భవన్‌కు పంపింది. రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కమిషనర్లను ప్రభుత్వం నియమించింది.

# హైడ్రా దూకుడుతో పేదలు ఆగం

### చెప్పినా వినని వారిని సైకో అంటారు

### ఈటెల్ రాజేందర్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఇక, ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బాధపడుతూ.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు- వాదిస్తరు.. అంతిమ న్యాయనిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

# శాంతి మార్గదర్శి గౌతమ బుద్ధుడు




**అక్షిత న్యూస్ / గాజులరామారం :**




సుభాష్ నగర్ డివిజన్ లోని సాయిబాబా నగర్ "నక్షిణ్ బుద్ధ విహార్" దేవాలయంలో సోమవారం రోజు బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బాహ్య శత్రువులను జయించడం కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించగలగడం మనిషికి గొప్ప విజయంగా చెప్పవచ్చు. కోపంతో కాకుండా శాంతి, సహనంతో ప్రపంచాన్ని జయించవచ్చని గౌతమ బుద్ధుడు మానవాళికి అందించిన సందేశం ఎంతో ప్రాముఖ్యమైనది," అని తెలిపారు. బుద్ధుడి బోధనలు నేటి సమాజానికి మరింత అవసరమయ్యాయని ఆయన అన్నారు. ఈ వేడుకలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బుద్ధ దేవాలయం కమిటీ అధ్యక్షుడు యశ్వంత్ జోన్డేల్, ఉపాధ్యక్షుడు భీమ్ రావు కాండే, ప్రధాన కార్యదర్శి దిలీప్, జే. గౌతమ్, డబ్ల్యూ. దమ్మానం, కె. బాలాజీ, పెద్ద వెంకట స్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, కావలి రవి, వల్లీ భాయ్, జాంగీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ రాంబాబు గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా కానిస్టేబుల్ రాంబాబు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాంబాబు కుటుంబ సభ్యులకుచెక్కునుఅందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి తెలిపినారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి గారు, సెప్షల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ ఎస్ ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బి.ఆర్.యస్ నాయకులు ఉటుకూరి సైదులు పితృవియోగం



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సోమవారం మోదినపురం గ్రామంకు చెందిన బి ఆర్ యస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు, మాజీ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ప్రస్తుత హైకోర్ట్ న్యాయవాది ఉటుకూరి సైదులు తండ్రి ఉటుకూరి జానయ్య (85) అకాల మరణంతో, ఆకుటుంబానికి ప్రగాఢ సానుభూతి, మనోధైర్యాన్ని కల్పించాలి ఆ దేవుని కోరుకుంటున్నాము ఈ యొక్క కార్యక్రమంలోక్రైస్తవ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ పారమర్శించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమం లో పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతకుల సునీల్, యం. ఆర్. పి.యస్ రాష్ట్ర నాయకులు దుబ్బ రమేష్, యం. ఆర్. పి. యస్.సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్, యాదాసు గోపి, కత్తి వెంకన్న పాస్టర్ ఉటుకూరి రాజు, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ పాల్గొన్నారు.

# సీపీని మర్యాదపూర్వకంగా కలసిన నూతన ఏసీపీ లు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాజీపేట, నర్సంపేట డివిజన్ల నూతన ఏసీపీ లుగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. నీతి, నిజాయితీలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవాలందిస్తూ, పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన సిపిలకు సూచించారు.

# డిఎంహెచ్ ఓ. డాక్టర్ సాంబశివరావుకు సమ్మె నోటీస్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వరంగల్ డిఎంహెచ్ఓ.డాక్టర్.బీ.సాంబశివరావు కు సమ్మె నోటీస్ ఇచ్చిన ఏఐటీయూసీ యూనియన్ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 20 ఇందిరా పార్క్ వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్, (అబ్బా) ఆధార్ బేస్డ్ అటెండెన్స్ రద్దు చేయాలని, నాలుగవ తరగతి సిబ్బందికి కనీస వేతనం 26,000/- ప్రకటించాలని,ఆయుష్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా ఎగ్జామ్స్



రాసిన అభ్యర్థుల మార్కులు ప్రొవిజనల్ లిస్ట్ వెంటనే విడుదల చేయాలని, వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులకు సంబంధించిన జాబ్స్ నోటిఫికేషన్ ప్రభుత్వము వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.మోహన్ సింగ్, ఏ.ఐ.టీ.యూ.సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా, జిల్లా సహాయ కార్యదర్శి తాల్లపెల్లి జాన్ పాల్, కార్యవర్గ సభ్యులు జన్ను రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు చట్టాలు పట్ల అవగాహన అవసరం

## ప్రముఖ న్యాయవాది మేకల వెంకట్రావు.





**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలో రైజింగ్ తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, జన విజ్ఞాన వేదిక సార్థ్యంలో పీఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బాల విజ్ఞాన సమ్మేళన, వేసవి శిక్షణ శిబిరంలను నాడు కోదాడ పట్టణ ప్రముఖ న్యాయవాది మేకల వెంకట్రావు సందర్శించి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయ సంబంధమైన విషయాలు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, జువైనల్ హోమ్, జువైనల్ కోర్టు, బాలికల సాధికారత, టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందటం తదితర అంశాల "జస్టిస్ లిటసి" న్యాయ అక్షరాస్యత విషయలు గురించి విద్యార్థులకు వివరంగా తెలిపినారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ సైన్సు ఉపాధ్యాయులు %ఎ% .జాఫర్ వైశాల్యము, బరువు, పీడనంకు సంబంధించి " పేపరు - వాటర్ బకెట్" ద్వారా చేసిన ప్రయోగం విద్యార్థులను బాగా ఆకట్టుకున్నది. కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ మండల విద్యాధికారి ,గెజిటెడ్ హెచ్ఎం ఎండి. సలీం షరీఫ్ జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందించినారు, న్యాయవాదిగా మేకల వెంకట్రావు విద్యార్థులను ఉద్దేశించి బాల్యంలో న్యాయ విషయాల పట్ల అవగాహన కల్పించడానికిఅభినందించి పాఠశాల తరపున శాలువాతో ఘనంగా సన్మానించినారు. విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో కొత్త విషయాలను గురించి తెలుసుకోవడం జీవిత వ్యక్తిత్వం నైపుణ్యాలకు నాంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్చందేయ ,ఉపాధ్యాయులు ఎస్.కె. ఖజానియా, బదుగుల సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ని కలిసిన ఎంపిజే బృందం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం ఖానాపురం లో తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం నేతృత్వంలో ఎంపిజె బృందం వారిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీమ్ తాము చేపడుతున్న సామాజిక విద్యా మైనారిటీ హక్కుల పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలపై ప్రొఫెసర్ కి వివరించారు. ఎంపీజే పరిచయ పుస్తకాన్ని కూడా ఆయనకు అందజేశారు.ఈ సందర్భంలో ప్రొఫెసర్ కోదండరామ్ ఎంపీజే బృందాన్ని అభినందించి ముస్లిం మైనారిటీల భవిష్యత్ కోసం చేపడుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ యత్నాలను అభినందించారు. సమాజంలో సామరస్యాన్ని చాటే విధంగా ఎంపీజే కార్యకలాపాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిజే జిల్లా నాయకులు గౌస్ హుస్సేన్మియా పాల్గొన్నారు.

# స్వామివారికి 25 వేల విరాళం అందించిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం గుండె పూరి గ్రామంలో ఈనెల 21 నుండి 23 వరకు జరిగే శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ను ఆహ్వానించగా ఈ మేరకు ఆలయ బ్రహ్మో వత్సవాల కోసం 25 వేల రూపాయల ను విరాళంగా ఆ గ్రామం మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మి లాల్ నాయక్ బృందానికి అందజేశారు. మేరకు హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు రామరాజు శరత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు బాలకృష్ణ, యూత్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, కొమ్ము సోమన్న, పోలేపల్లి సోమయ్య, బొడ్డు నరేష్, గూడూరు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు పరిశీలించిన కలెక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట, రామవరం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కును పరిశీలించి కలెక్టర్‌పరిశీలించారు. రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ విజయ్ సాగర్, పర్యవేక్షకులు రమేష్, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఖమ్మ వచ్చిన ప్రొ.కోదండరాం ను సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఆదివారం ఖమ్మం కు మొదటిసారి వచ్చిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ సార్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ స్వరూప ధనలక్ష్మి అనంతలక్ష్మి పద్మ లు కలిసి ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు నెరవేరుస్తా అన్న హామీలు 250 గజాల స్థలం ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు పింఛను ఇచ్చే విధంగా ఉద్యమకారుల తరఫున ప్రభుత్వంతో మాట్లాడి అమలయ్యే విధంగా చూడాలని కోరారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# కాల్పుల విరమణ నిజానిజాలు

## సంపాదకీయం...

**భారత్-పాకిస్తాన్ మధ్య పరాకాష్టకు చేరిన సాయుధ ఘర్షణపై అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మొదట ఈ విషయం ప్రకటించగా విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ధృవపర్చారు. ఇరు దేశాల సైనిక ఆపరేషన్ల విభాగం అధిపతులు మాట్లాడుకుని సంపూర్ణంగా, తక్షణమే దీన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటన వెలువడింది. అమెరికా హర్షించింది. అయితే తమ షరతుల మేరకే కాల్పుల విరమణ జరుగుతున్నట్టు భారత ప్రధాని మోడీ చెప్పారని ఆయనను కలిసిన ప్రతినిధులు వెల్లడించారు. ఇది ఏ మేరకు పూర్తిగా అమలవుతుందన్న దానిపైనా సందేహాలు కొనసాగుతున్నా ఒక కీలక ఘట్టం ముగిసినట్టుగా చెబుతున్నారు. మూడో దేశం ముచ్చటే లేదని మాట్లాడిన ఇండియా ఎందుకు అంగీకరించిందన్న దానిపైనా అనేక కథనాలు వస్తున్నాయి. ఏమైనా పహల్గాంలో టెర్రరిస్టుల ఘాతుక హత్యాకాండకు ప్రతిస్పందనగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేసిన దాడులు, దానికి ప్రతీకారంగా మళ్లీ పాక్ మన సరిహద్దుల్లో సాగించిన కాల్పుల్లో మరణాలు తీవ్ర పరిస్థితికి దారితీశాయి.**



ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల సంఘపరివార్ అనుకూల శక్తులు, అంతర్జాతీయ సామ్రాజ్యవాద సమాచార మీడియా, సంచలనాల కథకులు వారి వారి పద్ధతుల్లో నడిపించిన ప్రచారాల తీరు అర్థమవుతుంది. సమయం సందర్భాలతో నిమిత్తం లేకుండా ఇలా జరగాలని, ఇలా జరగలేదని నిర్దేశించే యాంత్రికత, వివిధ శక్తుల పాత్ర, అంతర్జాతీయ ప్రభావం, ఆయుధ సంపత్తి గురించి కూడా అనేక అర్థసత్యాలు, అవాస్తవాలు తెలుస్తాయి. 1. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల కుట్ర చాలా తీవ్రమైంది, అమానుషత్వం నిండింది. జమ్ము కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొనకుండా, సామాన్య ప్రజా జీవితం పునరుద్ధరణ జరగకుండా అడ్డుకోవడం పాక్ ప్రేరిత శక్తుల మొదటి పథకం. దేశ ప్రజల మధ్య మతాలవారీగా చిచ్చు పెట్టడం ఎందుకు? గతంలోనూ ఉరి, బాల్కోట్ సైనిక కేంద్రాలపై ఉగ్రవాద దాడులు, దానికి ప్రతి చర్యలు జరక్కపోలేదు. కానీ ఇక్కడ పనిగట్టుకుని పథకం ప్రకారం నిరాయుధులైన నిస్సహాయ యాత్రికులను దుర్మార్గంగా కాల్చి చంపారు. దేశంపై జరిగిన ఈ దాడిని ఒక మతంపై దాడిగా పక్కదోవ పట్టించేందుకు వారు పాచిక వేశారు. ఈ టెర్రరిస్ట్ శక్తులకూ, వాని వెనకనున్న పాకిస్తాన్ సైనిక కూటమికి పాఠం చెప్పడం తప్పనిసరి. 1980లో ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రగతిశీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్రలు మొదలైనప్పటి నుంచి పాకిస్తాన్ రకరకాల ఇస్లామిక్ తీవ్రవాద శక్తులకు శిక్షణా కేంద్రంగా మారిపోయింది. ఎక్కడో ఒకచోట ఈ కుట్రలకు ప్రతి చర్య తప్పనిసరి. వారి పాత్ర నిర్ధారించే సాక్ష్యాధారాలు సేకరించటం అవసరమే అవుతుంది. అంతర్జాతీయ వేదికలపై ఈ అంశాన్ని నిరూపించాలంటే సాక్ష్యాలు కావాల్సిందే.

### ప్రతిపక్షాల స్పష్టత

2. పహల్గాం ఘాతుకం తర్వాత దేశంలోనే అన్ని రాజకీయ పార్టీలు టెర్రరిస్టు శక్తులపై తగు చర్య తీసుకోవడానికి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఆ చర్య ఏ రూపంలో ఉండాలన్నది అధికారంలో ఉన్న వారు నిర్ణయిస్తారు తప్ప మిగిలిన వారికి అవకాశం ఉండదు. సామాన్య పౌరులకు హాని జరగకుండా చూడాలని కేంద్రానికి స్పష్టం చేశాయి. ఇప్పటివరకు తాము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశామని మాత్రమే మోడీ ప్రభుత్వం చెబుతున్నది. ఆపరేషన్ సిందూర పేరుతో 9 టెర్రరిస్టు స్థావరాలపై దాడి చేసి వచ్చాక కాశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల వర్షం కురిపించిన పాక్ సైన్యం అనేకమంది ప్రాణాలు బలిగొన్నందుకే మళ్లీ దాడి అవసరమైందని చెబుతున్నది. డ్రోన్ యుద్ధాలు, సరిహద్దు కాల్పులు వీటి చుట్టూనే ఘర్షణలు సాగుతున్నాయి.

3. గతంలో ఏకపక్షంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిపి గొప్పగా ప్రచారం చేసుకున్న తీరుకూ ఇప్పుడు మెజారిటీ కోల్పోయిన ఒక ప్రభుత్వం అన్ని పార్టీలకు ఏదో ఒక రీతిలో సమాచారం ఇచ్చి అడుగులు వేయవలసిన పరిస్థితికీ తేడా కళ్ళ ముందు కనిపిస్తుంది. గతంలోని విమర్శల కారణంగానే కేంద్రం ఎంపిక చేసి మరీ సోఫియా ఖురేషిని, అడ్మిరల్ వ్యోమికను కూర్చోబెట్టవలసి వచ్చింది. ఇది పైపై ఎత్తుగడ అనే అభిప్రాయం తప్పు కాకపోయినా మార్పు మాత్రం గమనించ వలసిందే. మృతుడైన నౌకాదళ అధికారి భార్య హిమాన్షి నర్వాల్ మతపరమైన ద్వేషాలు వద్దని చెప్పడం, ఆమెపై ట్రోలింగ్ జరిగిందంటే దేశ ప్రజలలో లౌకికవాద, మత సామరస్య ప్రభావాలు గట్టిగానే పని చేస్తున్నాయని స్పష్టమవుతుంది. మతపరమైన శక్తులను ఖండించటం, ఎదుర్కోవటం ఎంత అవసరమో అకారణ మారణకాండతో కల్లోలం సృష్టించే టెర్రరిస్టు శక్తులను అడ్డుకోవటం కూడా అంత్తే ముఖ్యమని గ్రహించటం అవసరం.

### సైన్యంతోనే సమాధానమా?

4. టెర్రరిజాన్ని ఒక దెబ్బతో అణచివేయాలంటే సైన్యానికి సర్వాధికారాలు దఖలు పరచాలనే ధోరణి కూడా సరైనది కాదు. సైనిక దళాలు పౌర ప్రభుత్వానికి లోబడి ఉండటం భారతదేశంలో రాజ్యాంగ వరవడి. ఇందుకు భిన్నంగా పాకిస్తాన్‌లో సైనిక కూటమి చెప్పు చేతల్లో నామకార్థపు ప్రభుత్వం నడుస్తుంటుంది. ఈ ఇద్దరినీ ఇస్లామిక్ చాందస శక్తులు ఆడిస్తుంటాయి. ఈ మొత్తం వ్యవస్థ సామ్రాజ్యవాద కూటమి చెప్పుచేతల్లో ఉంటుంది. ఇదంతా విష వలయం. గత ప్రభుత్వాలు మెత్తగా ఉంటే మోడీ మాత్రం చాలా శక్తివంతంగా పాకిస్తాన్‌ను తిప్పి కొడుతున్నారని వందిమాగధులు కీర్తిస్తుంటారు. మరోవైపున సైనిక దళాలతో సమీక్షిస్తూ ఎప్పుడు ఎక్కడ ఎలా ఏ చర్య తీసుకోవాలో వాటికే సర్వాధికారాలు ఇచ్చినట్టు అధికార సమాచారం విడుదలవుతుంది. కానీ అంతిమంగా ప్రభుత్వ నిర్ణయాలు, నిర్దేశాల ప్రకారమే సైన్యం వ్యవహరించాల్సి ఉంటుంది. పాకిస్తాన్ తరహాలో భారతదేశంలో సైన్యం పౌర ప్రభుత్వం సమతుల్యత దెబ్బ తినడానికి ఆస్కారం ఇవ్వకూడదు. 5. ఇక తీవ్రవాదానికి, దాన్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు సమాధానం చెప్పాలంటే ఇజ్రాయిల్ తరహాలో నిర్దాక్షిణ్యంగా దాడి చేయాలని కొంతమంది చెబుతుంటారు. మరీ దారుణంగా గాజాపై ఇజ్రాయిల్ మరణాంతక దురాక్రమణను నమూనాగా తీసుకోవాలనే అవగాహనా రాహిత్యం చూస్తున్నాం. ఇలా వాదించే వారిలో కొందరు విద్యార్థులు కూడా వున్నారు.

---

## కొండాపూర్ జిల్లా ఆసుపత్రి లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం యొక్క థీమ్ “మన నర్సులు. మన భవిష్యత్తు. నర్సుల పట్ల శ్రద్ధ వహించడం ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుందనీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి అనురాగిణి రెడ్డి, అర్ ఎం ఓ డాక్టర్ చంద్రకృష్ణ లు అన్నారు. సోమవారం రోజు అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని అన్ని నర్సింగ్ అధికారులు మరియు అన్ని పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు, తరువాత దీపాలు వెలిగించి, ఉత్తమ పనితీరు కనబరిచిన నర్సులను సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మురళినాయక్‌కు నివాళులు

**మిర్యాలగూడ మే 12 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ భారత్ పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన అమర సైనికులు, ఎపికి చెందిన అమరుడైన వీర జవాన్ మురళినాయక్ కు సోమవారం రాత్రి మిర్యాలగూడ జర్నలిస్టులు స్థానిక తెలంగాణ అమరావీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దీన్ మాట్లాడుతూ భారత్- పాక్ యుద్ధంలో శత్రువు సైన్యంపై సైనికులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడారని కొనియాడారు. అమర జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలు, వీరోచిత పోరాటం మరువలేనిది అన్నారు. మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పోరాటం వృథాపోదన్నారు. ఆయన కుటుంబానికి జర్నలిస్టులు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అస్లాం, అయుబ్, వాడపల్లి రమేష్, నాజిమ్, గుండా మహేష్, నరేందర్ రెడ్డి, మంద సైదులు, బొంగరాల మట్టయ్య, గద్దల జయరాజు, శ్రీను, లక్ష్మణ్, జంగా లక్ష్మణ్ యాదవ్, పి.బాలాజీరావు, కట్టా బాబు, హరీష్, భాస్కర్, కాతోజు నాగచారి, రాచకొండ రమేష్, మందా లక్ష్మణ్, వెంకట్, ఎస్.శివయాదవ్, నల్లగంతుల నాగభూషణం, కందుకూరి సుదర్శన్, అలుగుబల్లి వెంకట్, నాగేందర్, కె.నరసింహ, రాయించి నాగేష్, ఇటికాల శివ, మాణిక్యం, ఉమర్ అఖిల్, హాఫిజ్ రఫీ పాల్గొన్నారు.



---

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

**ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి**

**పాక్‌లో పౌరులకు నష్టం కలగుండా దాడులు**

**ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం**

**అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు**

**ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉపయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదొక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు. తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# సీజ్?ఫైర్' అనౌన్స్‌మెంట్

## లాస్ట్? మినిట్?లో ఫ్లైట్ దిగొచ్చిన పాంటింగ్

**అక్షిత ప్రతినిధి :**

2025 ఐపీఎల్ వారం రోజులపాటు వాయిదా పడడం వల్ల చాలామంది ఫారిన్ ప్లేయర్లు, కోచ్?లు తమతమ స్వదేశాలకు వెళ్లిపోయారు. పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ కూడా శనివారం రాత్రి ఇంటికి పయనమయ్యాడు. ఈ క్రమంలోనే దిల్లీ ఎయిర్?పోర్ట్?లో ఆస్ట్రేలియా వెళ్లేందుకు ఫ్లైట్ ఎక్కాడు. అయితే విమానం ఎక్కిన తర్వాత భారత్– పాకిస్థాన్ మధ్య సీజ్?ఫైర్ ఒప్పందం కుదిరినట్లు ప్రకటన రావడంతో ఆఖరి నిమిషంలో పాంటింగ్ మనసు మార్చుకున్నాడు. వెంటనే ఫ్లైట్ దిగిపోయాడు. సీజ్?ఫైర్ అగ్రిమెంట్?తో పాంటింగ్? దిల్లీలోనే ఉండాలని నిర్ణయించుకున్నట్లు పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ సతీశ్ మేనన్ వెల్లడించారు. అయితే తాను ఒక్కడే కాకుండా తమతమ దేశానికి వెళ్లాలని నిర్ణయించుకున్న పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లను కూడా భారత్?లో ఉండేలా పాంటింగ్ ఒప్పించినట్లు సతీశ్ చెప్పారు. మార్కస్ స్టాయినిస్ ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్, బార్ట్‌లెట్‌తో మాట్లాడిన పాంటింగ్ భద్రత విషయంలో భరోసా ఇచ్చినట్లు తెలిపారు. 'ఫారిన్ ప్లేయర్లుకు యుద్ధం లాంటి పరిస్థితులు అలవాటు లేదు. అందుకే వాళ్లు ఆందోళన చెందారు. అది సహజమే. వీలైనంత తొందరగా వాళ్లు తమ దేశానికి వెళ్లిపోవాలని కోరుకున్నారు. మేం కూడా వాళ్ల పరిస్థితి అర్థం చేసుకుంటాం. కానీ, కాల్పుల విరమణ ప్రకటన తర్వాత ప్లేయర్లు భారత్‌లోనే ఉండేలా పాంటింగ్ ఒప్పించాడు' అని సతీశ్ మేనన్ పేర్కొన్నారు. అయితే పంజాబ్ ఫారిన్ ప్లేయర్ మార్కో యాన్సెన్ (సౌతాఫ్రికా) మాత్రం దుబాయ్ మీదుగా ఇంటికి వెళ్లిపోయాడు.

# కోహ్లీ సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలి

## భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

**అక్షిత ప్రతినిధి :**

టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. విరాట్ కోహ్లీ బీసీసీఐకి సమాచారం ఇచ్చాడు. ఈ విషయంలో ఫ్యాన్స్‌తో పాటు క్రీడా లోకం ఆశ్చర్యానికి గురైంది. విరాట్ రిటైర్మెంట్ కావద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. అభిమానుల నుంచి అనుభవజ్ఞులైన క్రికెటర్ల వరకు విరాట్ కోహ్లీని ఒప్పించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ కూడా విరాట్ రిటైర్మెంట్ తీసుకోవద్దని సలహా ఇచ్చాడు. దీనితో పాటు విరాట్ ఇప్పుడు టెస్ట్ నుంచి ఎందుకు రిటైర్ కాకూడదో కూడా మహ్మద్ కైఫ్ చెప్పాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో క్రికెట్ వర్గాలు ఆయనను అలా చేయవద్దని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నాయి. భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ కూడా కోహ్లీని రిటైర్ కావద్దని విజ్ఞప్తి చేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ గురించి బీసీసీఐకి తెలియజేశాడు. ఈ వార్త వచ్చినప్పటి నుంచి ఇది ప్రతిచోటా చర్చించబడుతోంది. జూన్ 20న ఇంగ్లాండ్‌తో ప్రారంభమయ్యే 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాలని కోహ్లీని కోరుతూ మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశాడు. మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో విరాట్ కోహ్లీ కోసం ఒక ప్రత్యేక సందేశం ఇచ్చాడు. విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ వెళ్లి తన సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలని ఆయన అన్నారు. టీ20 ప్రపంచ కప్ లాంటి గొప్ప విజయంతో విరాట్ కోహ్లీ తన కెరీర్‌ను ముగించాలని కూడా కైఫ్ అన్నాడు. భారత సింహం విరాట్ కోహ్లీ ఇప్పుడు విశ్రాంతి తీసుకునే మూడ్‌లో ఉన్నాడని కైఫ్ పేర్కొన్నాడు. కోహ్లీ మనసు రిటైర్మెంట్ వైపు పయనిస్తోందని.. ఇంగ్లాండ్ వెళ్లి అక్కడ తన సత్తాను నిరూపించుకుని.. కెరీర్‌ను గొప్పగా ముగించాలని తాను అనుకుంటున్నానని అన్నాడు. మహ్మద్ కైఫ్ కంటే ముందు బ్రియాన్ లార్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ వింటి దిగ్గజాలు కూడా కోహ్లీని రిటైర్ కావద్దని కోరారు. ఇంగ్లాండ్ సిరీస్‌లో కోహ్లీ అనుభవం భారత్‌కు అవసరమని నవజ్యోత్ సింగ్ సిద్ధూ అన్నారు. బ్రియాన్ లారా కూడా సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ అవసరం చాలా ఉందని.. కోహ్లీ రిటైర్ కాబోదని లారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో మిగిలిన కాలంలో 60 కంటే ఎక్కువ సగటును కలిగి ఉంటాడని బ్రియాన్ లారా అన్నారు. విరాట్ కోహ్లీ 2011లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ 123 టెస్ట్ మ్యాచ్‌ల్లో 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ తర్వాత టెస్ట్ క్రికెట్‌లో భారత్‌కు విరాట్ కోహ్లీ బలమైన స్తంభంగా ఉన్నాడు. భారత క్రికెట్ జట్టులో కోహ్లీ ముఖ్యమైన ఆటగాడిగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ అభిమానులు, చాలా మంది మాజీ క్రికెటర్లు అతను టెస్ట్ క్రికెట్ ఆడటం కొనసాగించాలని కోరుకుంటున్నారు. కోహ్లీ తమ మాట విని ఇంగ్లాండ్ తో జరిగే టెస్ట్ సిరీస్‌లో ఆడతాడని అందరూ ఆశిస్తున్నారు. ఇది భారత జట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.



# క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందా..

## ఇలా అయితే స్టడీ లోన్ ఈజీగా పొందవచ్చు!

**అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం అనేకమంది భారతీయ విద్యార్థులకు విద్యా రుణం పొందడమే వారి విద్యాభ్యాస విజయానికి కీలకంగా మారింది. ఇట్టే విద్యా రుణాలను పొందవచ్చని చెప్తున్నా ఇప్పటికీ సరైన క్రెడిట్ స్కోర్, రుణ చరిత్ర లేకపోతే ఎదురయ్యే సవాళ్లు అన్నీఇన్నీ కావుమరి. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనూ విద్యా రుణాన్ని పొందడానికి కొన్ని దారులున్నాయన్నది మరువద్దు. క్రెడిట్ స్కోర్ లేకున్నాదరఖా స్తుదారులు విద్యా రుణాన్ని పొందడానికున్న ఆ మార్గాలేంటో చూద్దాం.దేశంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు సాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తున్నది. నైపుణ్య లేదా సాంకేతిక విద్యను అభ్యసించే విద్యార్థుల్లో అర్హత ఉన్నవారందరికీ విద్యా రుణాలపై వడ్డీ రాయితీ, మారటోరియం సౌకర్యాలను సెంట్రల్ సెక్టార్ ఇంట్రెస్ట్ సబ్సిడీ (సీఎస్ఐఎస్) స్కీం కల్పిస్తున్నది. అయితే తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.4.5 లక్షలలోపున్న విద్యార్థులకే ఈ స్కీం వర్తిస్తుంది. అలాగే క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీం ఫర్ ఎడ్యుకేషన్ లోన్స్ (సీజీఎఫ్ఎస్ఈఎల్) ద్వారా రుణ చరిత్ర లేని విద్యార్థులకు క్రెడిట్ గ్యారంటీలు, తనఖా లేని రుణాలను సులువుగా అందిస్తున్నారు. అయితే మాడల్ ఎడ్యుకేషన్ లోన్ స్కీముల కిందనున్న రుణాలకు మాత్రమే సీజీఎఫ్ఎస్ఈఎల్ వర్తిస్తుంది. చదువుకునేటప్పుడు విద్యార్థు లు సంపాదించే వీలుండదు. అందుకే అలాంటి విద్యార్థులనుద్దేశించే ఈ పథకాలకు రూపకల్పన చేశారు. అయితే చదువు ముగిసిన తర్వాత ఇచ్చిన గడువులోగా రుణాలను చెల్లించాల్సి ఉంటుంది. ఈ స్కీములకు సంబంధించి పూర్తి వివరాల కోసం ఉన్నత విద్యా మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

### తనఖా-సహ దరఖాస్తుదారులు

సాధారణంగా రుణాలిచ్చే బ్యాంకింగ్, నాన్–బ్యాంకింగ్ సంస్థలు ఆ రుణాలు తిరిగి సజావుగా వసూలు కావాలనే ఎప్పుడూ కోరుకుంటాయి. అందుకే తనఖాపై లేదా బలమైన రుణ పరపతి కలిగినవారి పూచీకత్తుపై రుణాలిచ్చేందుకే రుణదాతలంతా ప్రాధాన్యతనిస్తారు. తద్వారా తమకు నష్టం రాకుండా జాగ్రత్తపడుతాయి. ఉదాహరణకు ఎస్బీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ తదితర ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు సెక్యూరిటీలు, ఆస్తులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటివి తాకట్టు పెట్టుకొని ఆకర్షణీయ వడ్డీరేట్లకు లోన్లను మంజూరు చేస్తున్నాయి. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు లేదా వారి సంరక్షకుల రుణ చరిత్ర, క్రెడిట్ స్కోర్‌నుబట్టి కూడా రుణాలను మంజూరు చేస్తున్నాయి.

### అన్వేషిస్తే మెరుగైన ప్రయోజనాలు

విద్యా రుణానికి వెళ్లే ముందు రకరకాల బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లను సంప్రదించడం ఉత్తమం. రుణాలపై వడ్డీరేట్లు సంస్థనుబట్టి మారుతుంటాయి మరి. ఉదాహరణకు సెక్యూరిటీ లేకుండా ఎస్బీఐ రూ.7.5 లక్షలదాకా విద్యా రుణాలపై 10.65 శాతం వడ్డీరేటును వసూలు చేస్తున్నది. ఆపై విద్యా రుణాలకు సెక్యూరిటీపై 9.65 శాతం వడ్డీరేటునే వర్తింపజేస్తున్నది. అయితే విద్యార్థినులకు ఈ వడ్డీరేట్లపై 0.50 శాతం రాయితీని అందిస్తున్నది. అలాగే మరికొన్ని బ్యాంకుల్లో నిబంధనలకు లోబడి ఇంకా తక్కువ వడ్డీరేట్లకే విద్యా రుణాలను పొందవచ్చు.






www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# టెన్షన్ వీడే.. ఇక సూచీ పరుగే!

**అక్షిత ప్రతినిధి :**

కాల్పుల విరమణతో భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గిపోయాయి. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్లలో నెలకొన్న టెన్షన్ వాతావరణం కూడా ఇప్పటికైతే వీగిపోయినట్టైంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో ఇరు దేశాల మధ్య దాదాపు యుద్ధ మేఘాలు కమ్ముకున్న విషయం తెలిసిందే. అయితే అమెరికా జోక్యంతో కాల్పుల విరమణకు భారత్–పాక్ అంగీకరించాయి. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను బలోపేతం చేస్తుందన్న అభిప్రాయాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ వారం స్టాక్ మార్కెట్లు కొనుగోళ్ల జోష్‌ను సంతరించుకోవచ్చన్న అంచనాలు ఏర్పడుతున్నాయి. నిజానికి ఈ ఉద్రిక్తతలతో గత వారం చివరి రెండు రోజుల్లోనూ సూచీలు భారీగా నష్టపోయాయి. మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల మేర ఆవిరైపోయింది. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,047.52 పాయింట్లు లేదా 1.30 శాతం పతనమై 79,454.47 వద్ద స్థిరపడింది.



## ఘనంగా ప్రేమ్ కరణ్ రెడ్డి వీడ్కోలు సన్మానం

### టిపిఎస్ఎఫ్ జిల్లా కమిటీ నాయకులు



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి :**

జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారిగా పనిచేస్తూ రాష్ట్ర భారీనీటి పారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓఎస్డిగా నియమితులైన ప్రేమ్ కరణ్ రెడ్డి వీడ్కోలు సన్మానాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టిపిఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్ తోపాటు పంచాయతీ కార్యదర్శులు ప్రేమ్ కరణ్ రెడ్డి ని సన్మానించి జ్ఞాపికను అందించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**శాలిగౌరారం మే 12 అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో నిరుపేద ఎండి కరీం అనారోగ్యంతో మరణించాడు.ఇటుకులపాడు గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్



యంగలి రామకృష్ణ గౌడ్ కరీం పార్థివ దేహానికి పూల మాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని వెంకన్న గౌడ్,ఫౌండేషన్ సభ్యులు బుడిగె శ్రీనివాసులు, డెంకల సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళ దశరథ, వలిశెట్టి సైదులు,కారంగుల పాండు, పోకల మధు, భాస్కర్ పాల్గొనడం జరిగింది

# ప్రజలకు మరింత చేరువగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

### అమలులోకి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

### ప్రజలకు సంతృప్తికర సేవలే అంతిమ లక్ష్యం

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలన్న లక్ష్యంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రజలకు మరింత చేరువచేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు. రెండవ దశలో భాగంగా రాష్ట్రంలో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోమవారం నాడు స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభమైంది. మొదటి దశలో ని 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో, రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి గారు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఈరోజుతో 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానం అమలులోకి వచ్చిందని, వచ్చేనెలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చొనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్



%తీవస్త్రఅర్తీష్అశీఅ్.వశ్రీఖఅస్త్రుఖఅు.స్త్రశీజ.అఅ% స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన చోట రిజిస్ట్రార్ల సంఖ్యకూడా పెంచుతున్నామని మంత్రిగారు వివరించారు.

### స్లాట్ బుకింగ్ అనుభవాలు:-

### 10 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి ( సంతోష్‌కుమార్ రెడ్డి - ఉప్పల్ ఎస్.ఆర్. వో ఆఫీస్)

ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నా ఇంటి రిజిస్ట్రేషన్ కోసం శుక్రవారమే స్లాట్ బుకింగ్ చేసుకున్నాను. ఐఐసిటీ కాలనీ-బోడుప్పల్ లో ఉంటున్న నేను రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లినంత సమయం కూడా అక్కడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో పట్టలేదు. కేవలం 10 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయింది. మొత్తం అరగంట వ్యవధిలోనే డాక్యుమెంటు తీసుకొని వచ్చేశాం. నిజంగా ఈ విధానం చాలా బాగుంది. దీనివలన ఎక్కడా ఇబ్బంది పడలేదు సరికదా సమయం చాలా ఆదా అయింది. సో హ్యాపీ

### 2-3 రోజులు పట్టే పని ఇప్పుడు అరగంటలోనే: ఎ. శ్రీలత ( కాప్రా-ఎస్.ఆర్. వో ఆఫీస్)

వడ్డేపల్లికి చెందిన మేము సోమవారం కాప్రా ఎస్.ఆర్. వో ఆఫీస్ లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. గతంలో రిజిస్ట్రేషన్‌కు ఒక రోజంతా ఉండేవారం. తరువాత 2 నుంచి 3 రోజుల తర్వాత మాకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇచ్చేవారు. ఇప్పుడది లేదు రిజిస్ట్రేషన్ 15 నిముషాల్లో పూర్తవడం, మరో 15 నిముషాల్లో డాక్యుమెంట్లు సిద్ధం కావడం చాలా బాగుంది. రద్దీ లేకుండా ప్రశాంత వాతావరణంలో పని పూర్తయింది. దీనినే కొనసాగించడం ఎంతో ఉత్తమం

### ఒకేసారి రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్ చాలా సౌకర్యవంతం: సరళ ఎన్. సరళ ( హనుమకొండ -ఎస్.ఆర్. వో ఆఫీస్)

హనుమకొండ ఎస్.ఆర్. వో ఆఫీస్ లో సోమవారం ప్రారంభమైన స్లాట్ బుకింగ్ వలన ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరగడం చాలా సౌకర్యంగా అనిపించింది. గతంలో రిజిస్ట్రేషన్ ఒక తంతు అయితే మ్యుటేషన్ మరో తంతుగా మూడు రోజులకు మించి జరిగేది. కానీ కొత్త స్లాట్ విధానం వలన మా ప్లాట్ రిజిస్ట్రేషన్ , మ్యుటేషన్ కూడా జరిగిపోయింది. డాక్యుమెంట్ రైటర్ సాయంతో మేం స్లాట్ బుక్ చేసుకున్నాం. మాకు ఎక్కడా అదనపు ఖర్చులు లేవు. ఈ రోజు ఉదయం స్లాట్ బుక్ చేసుకున్నాం. ఇదే రోజు మొత్తం పని పూర్తయింది. సూపర్ సిస్టమ్!

### అధికారుల సహకారం బాగుంది : ( ఎ. భారతమ్మ కల్వకుర్తి ఎస్. ఆర్.వో ఆఫీస్)

కల్వకుర్తి ఎస్. ఆర్.వో ఆఫీస్ లో సోమవారం మా ఇంటిస్థలం కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ జరిగింది.నిన్ననే స్లాట్ బుక్‌చేయించాం. గతంలోలా డాక్యుమెంట్ రైటర్ల హవా కనిపించలేదు. అధికారులు చాలా బాగా సహకరించారు. పని చాలా తొందరగా పూర్తయింది. మొదటి నుంచి స్లాట్ బుకింగ్ కు అవసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయడం వంటి పనుల కారణంగా హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఇటువంటి విధానాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని మాతో పాటు రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారు కూడా చెబుతున్నారు.

# నీకింత... నాకింత




- కాసులిస్తే.. ఇంటి నెంబర్లు
- చక్రం తిప్పిన బిల్ కలెక్టర్
- దుండిగల్ మున్సిపల్ లో అధికారుల తీరు
- మున్సిపల్ నోటీస్ బోర్డ్ లో మాత్రం ఇంటి నెంబర్లు నోటరీలపై గ్రామకంఠంపై ఇవ్వబడదు అని పేరుకేనా..?
- కాళి జాగాకు, ఫ్రీ కాస్ట్ వాలుకు అస్సెస్మెంట్లు..ఇంటి నంబర్ల కేటాయింపు..
- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓ కాంగ్రెస్ నేతకు అనుకూలంగా వ్యవహరించిన మున్సిపల్ అధికారులు సిబ్బంది..
- చెరువులు కుంటలను, ప్రభుత్వ భూములను వదలని అక్రమార్కులు
- గత మూడేళ్లగా ఖాళీ జాగాకు టాక్స్ వసూళ్లు
- వివరణ కోరితే ఇంటి నెంబర్ను డీ ఆక్టీవ్ చేస్తున్నామంటూ బుకాయింపు
- ఇంటి నంబర్ల ద్వారా కాళి జాగాకు

### మేడ్చెల్ ఎస్ ఆర్ ఓ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్స్

### కాసులకు కక్కుర్తిపడి అక్రమార్కులకు అనుకూలంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది

### సర్వే నంబర్ 156 ప్రభుత్వ భూమి, ఈర్లకుంట ఎఫ్ టిఎల్ ఇంటి నంబర్ల కేటాయింపులో చక్రం తిప్పుతున్న కాంగ్రెస్ నేత

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

భూ మాఫియా రాజ్యమేలుతుంది. కాసులకు కక్కుర్తిపడి భూములను రాబంధుల వశం చేస్తుంఢ్రు. కాసులిస్తే దుండిగల్ మున్సిపాలిటీలో కాని పనుండదు. అంతా కాసుల మయం... అధికారులు తలచుకుంటే తిమ్మిని బమ్మిని చేసి భూభకాసులరులకు కట్ట బెడుతుంఢ్రు. విలువైన భూములన్నీ కబ్జా చెరల్లోకి జారి పోతున్నాయి. కుంటలు, చెరువులు, నాలాలు అన్ని కబ్జాదారుల హస్తాల్లోకి వెళ్తున్నాయి. ప్రభుత్వ భూములు, ఆస్తుల పరిరక్షణకు... కబ్జా రాయుళ్ళపై ఉక్కుపాదం మోపేందుకు హైడ్రాలాంటి వ్యవస్థను రేవంత్ సర్కార్ అమలు చేస్తున్నప్పటికీ .. లొసుగులను అదునుగా చేసుకుని కబ్జాలు చేస్తుంఢ్రు.తిలాపాపం తలాపిడికెడు అన్నట్లుగా ఉంది దుండిగల్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది పని తీరు. దుండిగల్ మున్సిపాలిటీలో ఇంటి నంబర్ల కేటాయింపులో అధికారులు, సిబ్బంది ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. బిల్ కలెక్టర్లు వ్యవహరిస్తున్న తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుందనడానికి నిదర్శనం. మున్సిపల్ పరిధిలోని కాలి జాగాలకు,ఎఫ్ టిఎల్ స్థలాలకు, ఇల్లు లేకున్నా కేవలం ప్రీపెస్ట్ వాలుకు ఇంటి నంబర్లు కేటాయిస్తూ మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శించిన ఘటన బట్టబయలు అయింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో హయాంలో పట్టా భూములను చూపిస్తూ ప్రభుత్వ భూములకు ఇంటి నంబర్లు కేటాయించగా,ఎఫ్ టిఎల్ స్థలాల్లో ఖాలి జాగాలకు అస్సెస్మెంట్ చేసి ఇంటి నంబర్లు కేటాయించడం మున్సిపాలిటీలో సంచలనంగా మారింది. అధికారుల పనితీరుపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములకు, ఎఫ్ టిఎల్ లోని కాలి జాగాకు ఇంటి నంబర్లు కేటాయింపులో దొమ్మర పోచంపల్లికి చెందిన వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధి చక్రం తిప్పగా దొమ్మరపోచంపల్లి




వార్డుకు చెందిన ఓ బిల్ కలెక్టర్ ఈ తతంగమంతా అంతా తానే నడిపించినట్లు సహకరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ అధికారులకు తెలియకుండా ఇంతగా తతంగా జరిగే అవకాశమే ఉండదు. అధికారులు, సిబ్బంది కుమ్మక్కై అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై మున్సిపల్ అధికారులను వివరణ కోరిగా డియాక్టవేషన్ చేస్తాము అంటూ అంటూ బుకయిస్తున్నారు.

### కాళీ జాగాకు ప్రికాస్ట్ వాల్ కు ఇంటి నంబర్ కేటాయింపు..

దుండగల్ మున్సిపాలిటీ పరిధిలోని దొమ్మర పోచంపల్లిలోని లేక్ ఐడి 2831 ఈర్లకుంట విస్తీర్ణం 6.682 ఎకరాలు దొమ్మర పోచంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంట ఎఫ్ టిఎల్ ను ఆక్రమించి గ్రామ గ్రామపంచాయతీ అనుమతితో 5 ఎకరాల్లో వెంచర్ వేయగా అప్పట్లో పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి,ఎఫ్ టి ఎల్ లో ఏర్పాటు చేసిన ఫ్రీ కాస్ట్ పలకలకు ఇటీవల అస్సెస్మెంట్ చేసి ఇంటి నంబర్లు బిల్ కలెక్టర్ కేటాయించడం విమర్శలకు తావిస్తుంది. ఇదంతా ఒక బిల్ కలెక్టర్గా చేశాడు అంటే అలా కుదరదు కమిషనర్ సంతకం లేనిదే ఇంటి నంబర్లు జారీ అయ్యే ప్రసక్తే లేదు. ఒక ఇంటి నెంబర్ మున్సిపాలిటీ లో కావాలంటే లింకు డాక్యుమెంట్లో, ఇంటి ఫోటో, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ అయి ఉండాలి అట్టి దరఖాస్తులను మున్సిపల్ రెవెన్యూ ఆర్వో.. బిల్ కలెక్టర్ వెళ్లి సైటును సందర్శించిన తర్వాతే ఆన్లైన్ ద్వారా మున్సిపల్ చట్ట ప్రకారం కమిషనర్ సంతకంతో జారి చేయడం జరుగుతుంది. ఇన్ని నిబంధనలో ఉన్న చట్టాన్ని తన చుట్టంగా మార్చుకొని అక్రమార్కులు ఇచ్చే చిల్లర డబ్బులకు లాలూచీ పడి దుండిగల్ మున్సిపల్ అధికారులు మున్సిపల్ చట్టాన్ని చెత్తబుట్టలో వేసి తమ ఇష్టానుసారంగా ప్రి క్యాస్ట్ వాల్ కు, ఎఫ్ టి ఎల్ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించి మున్సిపల్ చట్టం పరువు తీశారు.

### ఇంటి నంబర్లు ఆధారంగా అక్రమ రిజిస్ట్రేషన్స్

దొమ్మర పోచంపల్లిలోని పట్టాభూమి సర్వే నంబర్ 158 లో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. కొందరు వ్యక్తులు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 156 ని కలుపుకొని సుమారు 20 ఎకరాల్లో వెంచర్ వేశారు. లింక్ డాక్యునెంట్స్ లో రెండు సర్వే నంబర్లు ఉండడంతో సర్వే నంబర్ 158 లో ఇంటి నంబర్లు పొందుతున్న నిర్మాణదారులు సర్వే నంబర్ 156 ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇంటి నంబర్ ఆధారంగా మేడ్చెల్ ఎస్ ఆర్ ఓ ఆఫీస్ లో ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్స్ పొందుతుండడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వై రామలింగేశ్వర రావు అనే వ్యక్తికి 4-91/217, 4-91/219, 4-91/220, 4-91/221 ఇంటి నంబర్లు కేటాయించడంతో మున్సిపల్ అధికారుల అవినీతి బట్ట బయలయింది. అధికారుల ఫీల్డ్ విజిట్ చేయకుండానే సర్వేనెంబర్ ఓ చోట ఉండగా, మరోచోట ఉన్న ఇంటి కి నెంబర్ ను ఇచ్చారు. అవినీతి బయటపడటంతో అధికారులను వివరణ కోరగా ఎలా ఇచ్చామో అలాగే ఆన్లైన్లో డీయాక్టివేషన్ చేస్తున్నామంటూ బొంకుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం కొన్ని ఇంటి నంబర్లను డియాక్టివేషన్ చేసిన అధికారులు కాసులకు కక్కుర్తిపడి తిరిగి అదే నంబర్లను ఆక్టివేట్ చేయడం అధికారులు,సిబ్బంది అవినీతి సంపాదనకు అద్దం పడుతుంది. ఈ దారుణాలపై ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఉన్నతాధికారులు, విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకుంటే, మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని సామాన్య ప్రజలు కోరుతున్నారు...



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# పాకిస్తాన్ హీరోయిన్‌కు షాక్.. 'సనమ్ తేరీ కసమ్' సీక్వెల్ నుంచి తొలగింపు..!

పాకిస్తాన్ నటి మావ్రా హెూకేన్‌కు షాక్ తగిలింది. సూపర్ హిట్ మూవీ 'సనమ్ తేరీ కసమ్' సీక్వెల్ నుంచి తొలగిస్తూ నిర్మాణ సంస్థ నిర్ణయం తీసుకున్నది. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మూవీ నుంచి తొలగిస్తున్నట్లు దర్శకురాలు రాధికా రావు, నిర్మాత్ వినయ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. అన్నింటికంటే తమకు దేశమే ముఖ్యం అంటూ క్లారిటీ ఇచ్చారు. ఎవరైనా ఏరకమైన ఉగ్రదాడిని ఖండించాల్సిందేనన్నారు. భారతీయ సినిమాల్లో నటించి ఎంతో మంది ప్రేమ, అభిమానాలు సంపాదించిన వారంతా ఉగ్రదాడిని ఖండించకపోవడం బాధాకరమన్నారు. ఉగ్రదాడిని ఎవరైనా సమర్థించడం హేమైందని విమర్శించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ తీసుకున్న నిర్ణయాలను విమర్శించే స్థాయికి వెళ్లడం దురదృష్టకరమన్నారు. తాము భారత ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తున్నామని వెల్లడించారు.



# ఇక అలాంటి పాత్రలు చేయను

కొన్ని సినిమాలు నటీనటుల మనస్తత్వాల్లో కూడా మార్పును తెస్తుంటాయి. 'కేసరి 2' సినిమా వల్ల నటి అనన్య పాండేకు అలానే జరిగిందట. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనలో వచ్చిన మార్పు గురించి అనన్య మీడియాతో మాట్లాడింది. 'కెరీర్ తొలినాళ్లలో ఎలాంటి పాత్రలు ఎంచుకోవాలో తెలిసేది కాదు. అందుకే అన్నీ బబ్లీ కేరక్టర్లే చేశాను. అందులో కామెడీ, గ్లామర్ పాత్రలే ఎక్కువ. అయితే.. రీసెంట్‌గా 'కేసరి 2'లో నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర చేశాను. ఆ పాత్రలో నన్నునేను చూసుకున్న తర్వాత నటిగా నాలో చాలా మార్పు వచ్చింది. ముఖ్యంగా ఎలాంటి కథలు ఎంచుకోవాలో తెలిసొచ్చింది. 'కేసరి 2'లో నేను చేసిన పాత్ర నాకొక సవాల్. నటిగా నా పొటెన్షియాలిటీని తెలియజెప్పిందా పాత్ర. ఇకనుంచి సునాయాసంగా నటించగలిగే పాత్రల్ని చేయను. సవాలు విసిరే పాత్రలే చేస్తా. అవకాశాలు తగ్గినా పర్లేదు.' అంటూ చెప్పుకొచ్చింది అనన్య పాండే.



# యాక్షన్ ప్యాక్డ్ బైలింగ్వల్‌లో

రాజ్‌తరుణ్ కథానాయకుడిగా ద్విభాషా చిత్రం తెరకెక్కనున్నది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్, దర్శకుడు విజయ్ మిల్టన్ ఈ సినిమాకు దర్శకుడు. ఆయన దర్శకత్వంలోనే వచ్చిన 'గోలీసోడా' ఫ్రాంచైజీలో భాగంగా ఈ చిత్రం రూపొందనున్నది. ఆదివారం రాజ్‌తరుణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. రఫ్‌నోట్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందనున్న ఈ సినిమాలో రాజ్ తరుణ్ కంప్లీట్ న్యూ అవతార్‌లో కనిపిస్తారని, ఆడియన్స్ సర్‌ప్రైజ్ అయ్యేలా వైవిధ్యంగా, న్యూ షేడ్స్‌తో హీరో కేరక్టరైజేషన్ ఉంటుందని, యాక్షన్ ప్యాక్డ్ ఎంటైర్టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో కథ, కథనాలు స్ట్రాంగ్‌గా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో ఈ చిత్రం రూపొందనున్నట్టు వారు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయి.






# విభిన్నమైన కథాంశంతో ప్రేమిస్తున్నా

సాత్విక్ వర్మ, ప్రీతి నేహా జంటగా, భాను దర్శకత్వంలో కనకదుర్గారావు పప్పుల నిర్మిస్తున్న చిత్రానికి 'ప్రేమిస్తున్నా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇంతవరకూ ఎవరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామని, యూత్ మళ్లీ మళ్లీ చూడాలనుకునే ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉంటాయని మేకర్స్ తెలిపారు. సిద్దార్థ్ సాలూరి సంగీతం, భాస్కర్ శ్యామల సినిమాటోగ్రఫీ ఈ సినిమాకు పిల్లర్స్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: అనిల్‌కుమార్ అచ్చుగట్ల, నిర్వహణ: మర్రి రవికుమార్, సమర్పణ: వరలక్ష్మీ పప్పుల.



# డుమ్ డుమారే.. దుమ్ము రేగి పోవాలిలే..

బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా రూపొందుతోన్న యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానుంది. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఈ క్రమంలో ఈ సినిమా నుంచి మూడో పాటను ఆదివారం విడుదల చేశారు.'డుమ్ డుమారే.. దుమ్ము రేగి పోవాలిలే..' అంటూ సాగే ఈ పాటను భాస్కరభట్ల రవికుమార్ రాయగా, శ్రీచరణ్ పాకాల స్వరపరిచారు. రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. గణేష్ మాస్టర్ పాటకు కొరియోగ్రఫీని అందించారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్‌లపై ఈ పాటను చిత్రీకరించారు. వారి పాత్రల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీని, వారి స్నేహబంధాన్నీ ఈ పాట అద్దం పట్టిందని చెప్పొచ్చు. స్నేహానికి సరైన అర్థం చెప్పేలా సాహిత్యం సాగింది. అదితి శంకర్, దివ్యా పిళ్లై కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: సత్యర్షి, తూమ్ వెంకట్, కెమెరా: హరి కె.వేదాంతం, సమర్పణ: డా.జయంతిలాల్ గడా.



# నీమాటే నచ్చే.. మది మరుమైల్లె విచ్చే..

డా.రాజేంద్రప్రసాద్, అర్చన ముఖ్య తారలుగా, రూపేష్, ఆకాంక్షసింగ్ జంటగా.. పవన్ ప్రభ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'షష్టిపూర్తి'. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఇళయరాజా ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే ఈ సినిమాలోని రెండు పాటలను మేకర్స్ విడుదల చేశారు. ఈ క్రమంలోనే ఆదివారం మూడో పాటను విడుదల చేశారు. 'రాత్రంతా రచ్చే.. మరి నువ్వంటే పిచ్చే.. నీమాటే నచ్చే.. మది మరుమైల్లె విచ్చే..' అంటూ సాగే ఈ పాటను చైతన్యప్రసాద్ రాయగా యువన్‌శంకర్‌రాజా, నిత్యశ్రీ ఆలపించారు. ఈ సందర్భంగా యువన్ శంకర్‌రాజా మాట్లాడుతూ 'మా నాన్న సంగీత దర్శకత్వంలో ఈ తెలుగు పాట పాడినందుకు ఆనందంగా ఉంది. తెలుగులో నేను పాడిన తొలి పాట ఇది. ఇది చాలా కూల్ సాంగ్. కచ్చితంగా అందరికీ నచ్చుతుంది.' అని తెలిపారు. యువన్ ఈ పాటను అద్భుతంగా పాడారని, ఇప్పటివరకూ విడుదలైన రెండు పాటలు ఒకెత్తయితే.. ఈ పాట మరో ఎత్తని, ఫుల్ రొమాంటిక్ జోష్‌లో ఈ పాట ఉంటుందని, కళాదర్శకుడు తోట తరణి ఈ పాట కోసం నాలుగు సెట్లు వేశారని దర్శక, నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: రామ్.



# కన్నుల పండువగా శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం







**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని సిరిపురం వెళ్లే రోడ్డు పక్కన కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి ఆలయాలను నూతనంగా నిర్మించారు. ఈ నెల 09 తేదీ నుండి 15 వరకు విగ్రహ ప్రతిష్ట,పుట్ట కమ్ముట,వడక లగ్నం,కొట్నం, బోనాలు, కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 15తో గారడి వేశం, తొక్కుడు మైలలతో పండుగ వేడుకలు సంపూర్ణంకానున్నాయని నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా సోమవారం నాడు శ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లివాడ గ్రామంలో శ్రీ గంగాభవాని, మల్లన్న విగ్రహ ప్రతిష్ట , కళ్యాణ మహోత్సవ కార్యక్రమంల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సభ్యులంతా ఏకమై నూతన దేవాలయాన్ని నిర్మించి భక్తి శ్రద్ధలతో కళ్యాణ మహోత్సవం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. స్వామివారి దయతో ప్రజలంతా సుభీక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి పై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజి రెడ్డి ,పున్న జగన్మోహన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్త నర్సిరెడ్డి,రామిని రమేష్,మోటె రమేష్,దూదిమెట్ల సైదులు ,మేకల మల్లేశం, కడమంచి స్వామి,కడారి సత్తయ్య,పావిరాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన సూర్యాపేట డిఎస్పి , పట్టణ సిఐ

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

మెడికల్ కేసు కు సంబంధించిన 25 లక్షల రూపాయలు లంచంగా డిమాండ్ చేసి 16 లక్షలకు డీల్ కుదురుచుకున్న కేసులు సూర్యాపేట డిఎస్పి కే పార్థసారథి, పట్టణ సీఐ వీర రాఘవులు సోమవారం సాయంత్రం ఏసీబీ అధికారులు ట్యాప్ చేసి పట్టుకున్నారు ఏసీబీ హైదరాబాద్ రేంజ్ ఏఎస్పి కమలాకర్ రెడ్డి ఎసిపి జగదీశ్ చందర్ ఏసీబీ నల్గొండ యూనిట్ల అధికారులు సంయుక్తంగా సోమవారం సాయంత్రం సూర్యాపేట డిఎస్పి కార్యాలయం సోదరులు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం డి.ఎస్.పి కార్యాలయం వద్ద ఏసీబీ అధికారులు విలేకరులకు విషయాలు వివరించారు సూర్యాపేట పట్టణ పరిధిలో క్రైమ్ నెంబర్ 166/2005 కేసుకు సంబంధించిన స్కానింగ్ సెంటర్ ఇరువకుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు జరిపారు. ఈ కేసులో ఫిర్యాదులను అరెస్టు చేయకుండా రిమాండ్ చేయకుండా ఉండడానికి గాను పట్టణ సీఐ ఫిర్యాదుల నుంచి డిఎస్పితో మాట్లాడాలని చెప్పగా ఫోన్ సంభాషణ ద్వారా 25 లక్షల రూపాయలు మొదటగా డిఎస్పి సిఐ డిమాండ్ చేశారని ఈ విషయాన్ని ఫోన్ సంభాషణ ద్వారా నిర్ధారణ చేస్తున్నామని



ఏసీబీ అధికారులు తెలిపారు తదుపరి ఫోన్ సంభాషణ ద్వారా 16 లక్షలు ఇవ్వడానికి పోలీసులు ఫిర్యాదు పరస్పర అంగీకరించుకున్నారు అనంతరం ఫిర్యాదు తన వద్ద అంత డబ్బులు లేవని చెప్పడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగిందన్నారు సూర్యాపేట డిఎస్పి కస్టడీలోకి తీసుకున్నామని కోర్టు ముందు హాజరు పరు స్తామని వివరించారు ఏసీబీ అధికారులు వివరించారు ఎవరైనా ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు ఎవరైనా ప్రభుత్వ అధికారులు డిమాండ్ చేసినట్లయితే మా యొక్క వాట్సాప్ నెంబర్ 9440446106 ఫేస్బుక్ ట్విట్టర్ ద్వారా కూడా పియాల్ చేయవచ్చని ఫిర్యాదు దాని వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.

# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

## ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం

## ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం

## మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే

## ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం

## నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు

## ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం

## పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం

## ఉగ్రతండాలను తుదముట్టించాం

## ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం

## త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్దమే

## మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్

## మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది

## జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పాకిస్తాన్ కాచుకో..ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు. ఉగ్రవాదుల తండాలను ధ్వంసం చేశాయని, ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷–టసైక్స్‌్ర, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రిరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్దాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు– ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.





Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 13 మే 2025
పేజీలు : 8



## పోరెడ్డి వెంకట్ రెడ్డిని పరామర్శించిన మంత్రి పొంగులేటి



వార్త 8లో

# ఆధార్ సేవలు లేక అవస్థలు

గత 4 నెలలుగా మీ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పీ క్యాంపులో ఒక మీ సేవా కేంద్రం, బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో మీ సేవా, ప్రధాన తపాల కార్యాలయంలో మీ సేవా, రెడ్డి కాలనీలో ఒక మీ సేవా, మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో మీ సేవా కేంద్రాలు పని చేస్తుండగా వాటిలో నూతన కార్డుల జారీ ప్రక్రియ జరగడం లేదు.




వార్త 2లో



## నర్సుల పాత్ర వెలకట్టలేనిది

వార్త 8లో



## సంత్ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో క్రొవ్వత్తుల ర్యాలీ

వార్త 8లో

## యుద్ధ అమరుల ఆత్మకు శాంతి చేకూరాలి



వార్త 2లో

## ప్రణాళికాబద్ధంగా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి చేయాలి



వార్త 2లో



## మిస్ వరల్డ్ కంటెస్టెంట్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

వార్త 8లో

# ప్రణాళికాబద్ధంగా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి చేయాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సీతారామ ఎత్తిపోతల పథకం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ప్రణాళికాబద్ధంగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం మున్నేరు నదీ భూ సేకరణ ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధిపై జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన మొత్తం భూమి వీటిలో అసైన్డ్ ప్రభుత్వ పట్టా ఎంత ఉంది ప్రైవేట్ పట్టా భూమి ఎంత సేకరించాలో స్పష్టమైన సమాచారంతో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ భూమి ఎంత సేకరించాలో వివరాలు అందిస్తే ప్రత్యామ్నాయ భూములలో అటవీ పెంపకం చర్యలు చేపడతామని అన్నారు.జిల్లాలో మండలాల వారీగా సేకరించాల్సిన అటవీ భూమి, అసైన్డ్ ప్రభుత్వ భూములు ప్రైవేట్ పట్టా భూముల వివరాలతో నివేదిక శుక్రవారం నాటికి అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ సేకరణలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.భూముల సేకరణ సర్వే నిమిత్తం డిజిపిఐ ఆధునిక సర్వే యంత్రాలతో సర్వేయర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి జూన్ 12 నాటికి వివిధ కేటగిరీల వారీగా భూ సేకరణకు సంబంధించిన తుది నివేదిక తయారు చేయాలని అన్నారు.సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి 11 విద్యుత్ స్తంభాలు నాలుగు టవర్ లు షిఫ్టింగ్ కు సంబంధించిన ప్రతిపాదనలు అందించాలని దీనికి అవసరమైన చెల్లింపులు విద్యుత్ శాఖకు వారం రోజులలో చేపట్టాలని సంబంధిత పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అన్నారు.మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.మే 25 నాటికి ప్రజలను క్షేత్ర స్థాయిలో తీసుకుని వెళ్లి లేఔట్ చూపించాలని అన్నారు. రాబోయే వర్షా కాలం లోపు నిర్ణీత పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎటువంటి గ్యాప్స్ ఉండటానికి వీలు లేదని మున్నేరు నది రిటైనింగ్ వాల్ 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించాలని అన్నారు.రిటైనింగ్ వాల్ నిర్మాణం ప్రత్యామ్నాయ లేఔట్ భూ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని దశల వారీగా అవసరమైన నిధుల వివరాలు త్వరగా చెల్లింపులు అయ్యేలా చూస్తామని అన్నారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్డీసి ఎం రాజేశ్వరి కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్ గౌడ్ ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం వెంకటేశ్వర్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు ఇర్రిగేషన్ అధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలు లేక అవస్థలు

**మిర్యాలగూడ, మే 12 అక్షిత ప్రతినిధి :**

గత 4 నెలలుగా మీ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పీ క్యాంపులో ఒక మీ సేవా కేంద్రం, బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో మీ సేవా, ప్రధాన తపాల కార్యాలయంలో మీ సేవా, రెడ్డి కాలనీలో ఒక మీ సేవా, మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో మీ సేవా కేంద్రాలు పని చేస్తుండగా వాటిలో నూతన కార్డుల జారీ ప్రక్రియ జరగడం లేదు. ఇటీవల ప్రభుత్వ, ప్రైవేట్ పనులకు, పాఠశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థులకు ఆధార్ కార్డులు తప్పని సరి కాగా ఆధార్ పొందేందుకు మీ సేవా కేంద్రాల చుట్టూ చక్కర్లు కొట్టాల్సి వస్తుంది. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు ఎల్కెజీలో ప్రవేశ సమయంలో ఆధార్ కార్డులు అడుగుతున్నారు. ఇప్పటి వరకు ఆధార్ పొందని చిన్నారులకు పాఠశాలల్లో ప్రవేశాలు ఇబ్బందికరంగా మారాయి. అదేవిధంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తుదారులకు ఆధార్ కార్డు తప్పనిసరి కాగా ఆధార్ కార్డు జారీ ప్రక్రియ జరగక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసింది. తాను 2019లో వివాహం చేసుకున్నానని వేరుగా కొత్త రేషన్ కార్డు కోసం గతంలో తల్లితండ్రుల కార్డు తాను తన ఇల్లాలు నుండి పేర్లు తొలగించుకుని దరఖాస్తు చేసుకోవాలని అనుకుని పట్టణంలోని మీ సేవా కేంద్రాలకు వెళితే ఆధార్ కార్డుల జారీ ప్రక్రియ జరగడం లేదంటున్నారని గాంధీ నగర్ వాసి రామకృష్ణటఆర్కే) పేర్కొన్నారు. అదేవిధంగా దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి, అడివిదేవులపల్లీ మండల ప్రజలు కూడ ఆధార్ కార్డుల మిర్యాలగూడ మీ సేవా కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. కొత్త ఆధార్ కార్డుల జారీ ప్రక్రియ జరగక పోవడంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మీ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# యుద్ధ అమరుల ఆత్మకు శాంతి చేకూరాలి

## -బోదులబండలో క్రొవ్వొత్తుల ర్యాలీ ఆర్ పి వి ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి దిగ్భ్రాంతి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

భారతదేశ రక్షణ కోసం అసువులు బాసిన అమర వీరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ జరిగింది.అమర్ రహే అమర్ రహే వీర్ జవాన్ అమర్ రహే భారత్ జిందాబాద్ అంటూ నినాదాలతో గ్రామ పురవీధులలో ప్రదర్శన నిర్వహించి మహాత్మా గాంధీ సర్కిల్లో సయ్యద్ సాదిక్ అలి మాట్లాడారు.దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ ల త్యాగం ముస్లిం మైనార్టీ గిరిజన సమాజానికి చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు.ఎస్ ఐ ఇంతియాజ్ గిరిజన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల తమ కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షులు షేక్ సుభాని డాక్టర్ అహ్మద్ గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ ఖాజా కార్యదర్శి అబ్దుల్ రహీమ్, ఉపాధ్యక్షులు షేక్ బోదుల్ సాహెబ్ సహాయ కార్యదర్శి షేక్ జాకీర్ మస్జిద్ సదర్ గౌరవ సలహాదారులు షేక్ యాకుబ్ మియా సబ్యులు తాజుద్దీన్ హామిద్ జమీర్ సుభాని షేక్ ఉస్మాన్ మల్సూర్ ధుమియా జానీ పాషా ఖాజా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులు సహాయంతో మృతుని దహన సంస్కారాలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన



ఎరుకల(ఎస్టీ)కులానికి చెందిన దేవరాజు రాజు అనారోగ్యంతో ఆదివారం రాత్రి సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించడం జరిగింది. మృతదేహాన్ని దహన సంస్కారాలు చేయలేని పరిస్థితిలో ఉన్న కుటుంబాన్ని, సోమవారం వీరన్న పేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పిలుపుమేరకు గ్రామ ప్రజలు వారికి తోచినంత సహాయాన్ని జమచేసి మృతుని కుటుంబాన్ని కి అందజేసిన అనంతరం దహన సంస్కారాలు చేయడం జరిగింది.

# కష్టజీవులకు అండగా నిలబడేది ఎర్రజెండా

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్




**చేర్యాల (మద్దూరు) అక్షిత ప్రతినిధి:**

కష్టజీవులకు, కార్మిక కర్షకులకు అండగా నిలబడేది ఎర్రజెండా సిపిఐ మాత్రమేనని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన 30మంది ఏఐటీయూసీ, సీపీఐలో చేరారు. అనంతరం సీపీఐ గ్రామ శాఖ 2వ మహాసభ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ లు హాజరై మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ పార్టీ వంద సంవత్సరాలుగా ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో 10 లక్షలు ఎకరాలు భూములు పేదలకు మంచి, వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు. ఆనాడు కార్మికులు 8 గంటల పని దినానికై అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా కాల్పుల్లో కార్మికులు నేలకొరిగి కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండా అని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి ప్రాణాల అర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా చేసి కార్మికులను బానిసలు చేసే కుట్ర చేస్తుందని ఈ కుట్రను తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ గ్రామ కమిటీ ఎన్నిక.. గ్రామ శాఖ కార్యదర్శిగా ముస్త్యాల సిద్ధులు, సహాయ కార్యదర్శులుగా ఇర్రి బాల్ రెడ్డి, చల్ల నర్సిరెడ్డి, కోశాధికారిగా గట్టు కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా కనకారెడ్డి, పర్శరాములు, సత్తయ్య, రమేష్, రవి, కౌన్సిల్ సభ్యులుగా కరుణాకర్ రెడ్డి, నర్సయ్య, అంజయ్య, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు నంగి కనకయ్య, సత్తయ్య, రాజు, అనీల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి





**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

మునుగోడు మండలం లోని ఎరువుల దుకాణాల డీలర్లకు మునుగోడు రైతువేదిక నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందుబాటులో ఉంచాలని అలాగే ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఎమ్మార్పీ కి మించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు,ఎరువుల అమ్మకపు వివరాలను రికార్డుల్లో ప్రతిరోజు పొందుపరచాలని సూచించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడతూ కాటన్ విత్తనాలను ఎమ్మార్పీ రేటు 901 మరియు వ్యవసాయ అధికారి ఫోన్ నెంబర్ తో ఫ్లెక్సీ లను ప్రతి విత్తన దుకాణాల ముందు పెట్టాలని సూచించారు. రైతులకు బిల్లు కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు మరియు లూజ్ విత్తనాలు ఎవరైనావా విక్రయం చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని మరియు నకిలీ విత్తనాలు కొని రైతులను మోసపోవద్దని లైసెన్స్ వున్న దుకాణాల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి బిల్లుల ను పంట కాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్త చేసుకో వాలని రైతులకు సూచించారు. విత్తన, ఎరువుల మరియు పురుగు మందుల చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం బాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో ఒక్కటై కలుసుకున్నారు, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన దాదాపు 35 మంది పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు, దాదాపు 25 సంవత్సరాల క్రితం విడిపోయి మళ్లీ కలుసుకోవడంతో స్నేహితులు, ఉపాధ్యాయులు పరస్పరం పలకరింపులతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి, ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని సంబరపడ్డారు, తమ తోటి మిత్రుల ఉన్నతికి పులకించి పోయారు, అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు, పోటాపోటీగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు, అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులైన లింగప్ప, హెచ్. భాను ప్రకాష్, ప్రహ్లాద రావు, సత్యనారాయణ లను ఘనంగా పూలమాల, శాలువా, మెమొంటోలతో సత్కరించి పాదాభివందనం చేశారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, ప్రపంచంలో అన్నిటికన్నా మానవ సంబంధాలు గొప్పవని, వాటిలో స్నేహం అనేది వెలకట్టలేనిదని పేర్కొన్నారు, పూర్వపు విద్యార్థులు ఇలాంటి వేదికను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు, పూర్వపు విద్యార్థులు జి. రామకృష్ణారెడ్డి, మోహన్. ఎ. వెంకట్, భీమయ్య, ఎం.భీమ్ రెడ్డి,వీరప్ప, శ్యామ్ సుందర్ లు మాట్లాడుతూ గురువులు చూపిన మంచి మార్గంలో పయనించడం వల్ల నేడు జీవితంలో స్థిరపడ్డామని చెప్పుకొచ్చారు, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు, నర్సమ్మ. పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పంచకట్టు వేడుకకు హాజరైన ఖమ్మంజిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామానికి చెందిన డేగల శేఖర్- మమత దంపతుల కుమారుల పంచకట్టు వేడుక కోదాడలో నిర్వహించగా ఖమ్మం జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు హాజరై చిన్నారులు నంద కిషోర్ లోహిత్-యశ్వంత్ సాయి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తీగ వెంకటేశ్వర్లు పతానపు



నాగయ్య ఎన్నబోయిన శీను నంబూరి నరేష్ బోయిన రేణుకా రావు నంబూరి రామయ్య తీగ రమణయ్య తీగ గణేష్ బోయిన బలరాం డేగల రోశయ్య సురేపల్లి రామారావు గాలం వీరబాబు ఏర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు అద్దంకి దయాకర్ తో పార్టీ అభివృద్ధి విషయంలో చర్చలు...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, శాసన మండలి సభ్యుడు అద్దంకి దయాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే %ు% ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ లు. ఈ సందర్భంగా జనగాం నియోజక వర్గంలోని పార్టీ పరిస్థితి గూర్చి వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అలాగే పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల అభిప్రయాలను వారితో పాలుపంచుకున్నారు.



# పెండింగ్ ఉండొద్దు...!

## వినతుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి...!!

## ప్రభుత్వ పథకాల అమలులో మండల స్పెషల్ అధికారుల నిరంతర పర్యవేక్షణ...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హల్ లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజల సమస్య ల పైన వినతులను స్వీకరించారు. అట్టి వినతులను సంబంధిత శాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని.. ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. తమ వినతులకు తప్పకుండ పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని అధికారులు ప్రజలకు కలిగించేలా ప్రత్యేక శ్రద్ధ వహించి... క్షేత్ర స్థాయిలో త్వరగా విచారణ చేసి వివిధ సమస్య ల పైన వచ్చిన వినతులకు పరిష్కారం చూపాలన్నారు. అనంతరం వివిధ శాఖల కు చెందిన అధికారులతో అలాగే జూమ్ మీటింగ్ ద్వారా తహసీల్దార్ లతో కలెక్టర్ పలు అంశాల మీద రివ్యూ చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు నిరుపేదలకి అందడం కోసం మండల స్పెషల్ అధికారుల పర్యవేక్షణ చాలా కీలకమన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబందించిన క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చుడాలని, అలాగే ఇప్పటివరకు వెరిఫికేషన్ పూర్తి



చేసిన వాటిని ఆన్లైన్ లో త్వరగా నమోదు అయ్యేలా మానటరింగ్ చేయాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం కి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా జరుగుతున్న సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ ను పూర్తి చేసి ఫైనల్ లిస్ట్ ని సంక్షేమ శాఖ అధికారులు త్వరగా సమర్పించాలన్నారు. ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చెల్లింపుల్లో జనగామ జిల్లా మొదటి స్థానం లో ఉందని.... ఇదే స్థానం కొనసాగాలి అంటే మరో 15 రోజులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు అవ్వాలని, ఆ వివరాలను ఒపీఎంఎస్ లో నమోదు కావాలని, రవాణా కి సంబందించిన ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మండల అధికారులు, స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే వేసవి కాలం ముగిసే వరకు తాగు నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు అప్రమత్తం గా ఉంటు.. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కి సంబందించి త్వరగా పనులను ఫైనల్ చేయాలనీ, పేమెంట్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. జిల్లా లోని వివిధ పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయని... మండల స్పెషల్ అధికారులు అట్టి క్యాంపు లను సందర్శించి... విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కలెక్టరెట్ గురించి మాట్లాడుతూ.. ప్రతీ ఫ్లోర్ లో సానిటేషన్ నిర్వహణ పక్కాగా ఉండాలని... ప్రతీ కార్యాలయం లో సిబ్బంది సమయానికి అటెండెన్స్ కరెక్ట్ గా ఉండేలా అన్ని శాఖల అధికారులు చూసుకోవాలని... ఆకస్మిక తనిఖీలు మళ్ళీ ఉంటాయని... ఆ



సమయంలో ఎలాంటి తేడా అయిన గమనిస్తే చర్యలు తప్పవన్నారు. ఈనాటి గ్రీవెన్స్ లో 47 వినతులు రాగా... అందులో నుండి కొన్నింటి వివరాలు... ఘనపూర్ మండలం కి చెందిన సరిత అనే మహిళా నర్మెట్ట మండలంలో తన తండ్రి నరసయ్యకు చెందిన మూడు ఎకరాల భూమి లో తనకు రావలిసిన భూమిని కూడా తన అక్క అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుందని... తగు చర్యలు తీసుకోని.. తనకు రావలిసిన భూమిని ఇప్పించమని దరఖాస్తు చేసుకున్నది. కరీంనగర్ నివాసి ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అనే వ్యక్తి బచ్చన్నపేట మండలం ఆలింపూర్ గ్రామం లో తనకు ఉన్న 6 ఎకరాల భూమిని మరొకరు అక్రమంగా పట్టా మార్పిడి చేసుకున్నారని.. దానిని రద్దు పరిచి తిరిగి తమ పేరున పట్టా నమోదు చేసుకో న్యాయం చేయగలరని విన్నవించుకున్నారు. ఘనపూర్ కి చెందిన క్రాంతి కుమార్ కొత్త రేషన్ కార్డు ఇప్పించాలని కోరాడు. రఘునాథ్ పల్లి మండలం కోమల్ల గ్రామానికి చెందిన భాస్కర్, జనగామ మండలం పెద్ద పహాడ్ కి చెందిన ప్రశాంత్ అనే దివ్యాంగులు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరాడు. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ లు, ఆర్డీ ఓ , వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# నేటి పాలీసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

గజ్వేల్ పాలిటెక్నిక్ (ఇంజనీరింగ్) కోర్సులలో అడ్మిషన్ల కోసం నిర్వహించే, పాలీసెట్ పరీక్ష ఈరోజు జరిగే గజ్వేల్ బాయ్స్ హబ్ లో నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. వి. కృష్ణారావు, ఏరియా కోఆర్డినేటర్ ఆర్. సారంగపాణి లు తెలిపారు. బాయ్స్ హబ్ లోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. ఈరోజు జరిగే పరీక్షలకు మొత్తం1195 మంది విద్యార్థులు పరీక్షలు రాయన్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షల సమయం ఉంటుందని, ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 10 గంటల నుండి పరీక్ష హాల్లోకి అనుమతించబడునని, నిమిషం ఆలస్యం అయినా హాల్లోకి అనుమతి ఉండదని తెలిపారు. గమనిక బి టీఎస్ పాల్ సెట్ 2025 అభ్యర్థులు హాల్ టికెట్ వ్యక్తిగత వివరాలను పూరించడానికి, నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నులను, హెబి పెన్సిల్ ను వెంట తీసుకరావాలి.

# అభివృద్ధి పనులు వేగవంతం కావాలి...!!

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మున్సిపల్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం గా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను, సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర లో నిర్మాణంలో ఉన్న లేబర్ ఆఫీస్, చీటకోడూరులో జరుగు తున్న ఇంట్రా పైప్లైన్ పనులను సోమవారం అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఈ అభివృద్ధి పనులన్నీ నిర్దేశిత గడువు లోగ పూర్తి అవ్వాలని... త్వరగా అందుబాటులో కి తీసుకరావాలని, పనులన్నీ నాణ్యత తో జరగాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి, ఈ రాజ్ కుమార్, ఏ ఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ప్రథమ చికిత్స కిట్టులను ఉచితంగా పంపిణీ







## డాక్టర్ అభిరామ్, కోదాడ.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణం పీఎం శ్రీ బాయ్స్ హై స్కూల్ నందు సోమవారం నాడు జనవిజ్ఞాన వేదిక, తెలంగాణ రైజింగ్ పాఠశాల విద్యాశాఖ సారధ్యంలో నిర్వహించబడుతున్న వేసవి శిక్షణ శిబిరాలను డాక్టర్. అభిరామ్ సందర్శించి, ఆరోగ్యం- వైద్యం సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. సి పి ఆర్( కార్డియో పల్మనరీ రిసార్ట్ స్టేషన్) పరికరం ఉపయోగించే పద్ధతిని, ఆగిపోయిన శాసన పునరుద్ధరించే విధానం, అత్యవసర ప్రాణాపాయ ప్రమాద పరిస్థితులలో గుండెకు సంబంధించిన శ్వాస నడిపే విధానం విద్యార్థులకు స్వయంగా ఉపయోగించి శిక్షణ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు వేసవికాలంలో మధ్యాహ్నం పూట బయట తిరగకూడదు ,ఎండలు వేడి వలన వడదెబ్బ తలిగే ప్రమాదం ఉన్నదని, చల్లటి ప్రదేశంలోఉండాలి,మంచినీరు, మజ్జిగ తీసుకోవాలని, పలుచని దుస్తులు ధరించాలని, వడదెబ్బ తగిలిన సూచనలు కనిపించిన వెంటనే ప్రాథమిక చికిత్స కోసం హాస్పిటల్ కి వెళ్ళాలి అని సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రథమ చికిత్స కు సంబంధించిన విషయాలు తెలియజేసి, విద్యార్థులకు ఉచితంగా ప్రథమ చికిత్స కిట్టును పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం ఎండి .సలీం షరీఫ్, జన విజ్ఞాన సమ్మర్ క్యాంప్ వేదిక కోఆర్డినేటర్ ఎస్ కె .జాఫర్, ఉపాధ్యాయులు చందా శ్రీనివాసరావు, బడుగుల సైదులు, ఎస్.కె కాజా మియా, కె. రామకృష్ణ ,విశ్రాంత ఉపాధ్యాయులు పుప్పాల కృష్ణమూర్తి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీల నేపథ్యంలో ఐద్వా నాయకుల ముందస్తు అరెస్టులు




**అక్షిత న్యూస్, వేములపల్లి:**

హైదరాబాద్ లో జరుగుతున్న ప్రపంచ అందగత్తెల పోటీలలో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుండి తరలివచ్చిన అందగత్తెలు పర్యాటక ప్రాంతమైన నాగార్జునసాగర్ అందాలను వీక్షించేందుకు వస్తున్న సందర్భంగా అందగత్తెలను అడ్డుకుంటారనే కారణంతో పోలీసులు ఐద్వా నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ లకు తరలించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి తో పాటు ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు తంగేళ్ల నాగమణి ను వేములపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకోని వచ్చారు. అదేవిధంగా వేములపల్లి వైస్ ఎంపిపి,ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి,మిర్యాలగూడ టూటౌన్ కార్యదర్శి పాదూరు గోవర్ధన ను సోమవారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన లు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి మాయమాటలతో అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వందల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ అందాల పోటీలను నిర్వహించడం సిగ్గుచేటన్నారు. పోలీసుల సహకారం తో అక్రమ అరెస్టులను చేసి ప్రజా ఉద్యమాలను అణిచి వేలేరనే విషయం అధికార పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలం బిస్తున్న ప్రభుత్వాలు తగినమూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.




# లారీ ఢీ... వ్యక్తి మృతి

**మిర్యాలగూడ మే 12 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం తుంగపాడు వద్ద నాగార్జునసాగర్ రోడ్డుపై సోమవారం ఉదయం లారీ ఢీ కొట్టగా నాగెల్లి రాములు(80) అనే వృద్ధుడు మరణించారు. త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి రాములు చెన్నైపాలెం గ్రామంలోని తన మనవరాలు ఇంటికి వెళ్లడం కోసం తుంగపాడు గ్రామంలో ఆటో దిగి రోడ్డు దాటుతుండగా హాలియా వైపు నుండి మిర్యాలగూడ వైపుకు వస్తున్న ఎపి 07 టిహెచ్ 5769 అను నెంబర్ గల లారీ డ్రైవర్ తన లారీని అతివేగంగా జాగ్రత్తగా నడిపి నాగిల్లి రాములును టక్కరి ఇవ్వగా అక్కడికక్కడే కింద పడిపోయి తలకు కాళ్లకు చేతులకు



బలమైన గాయాలు అయ్యినవి, వెంటనే చుట్టుపక్కల వారు అతడిని 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా ఉదయం 11:45 నిమిషాలకు చనిపోయాడనే విషయం మృతుని కుమారుడు నాగెల్లి శ్రీను ఫిర్యాదు చేశారు. మృతదేహానికి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు.

# జంగం వెంకటరత్నం ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండల పరిధి లోని అరెంపుల గ్రామానికి చెందిన జంగం వెంకటరత్నం ఇటీవల పక్షవాతానికి గురై ఖమ్మం లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా పిఎస్ ఆర్ యూత్ నాయకులు ప్రభాస్ ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మందుల ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్ కుశులు పవన్ ఆసిఫ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

**తిరుమలగిరి / నాగారం, అక్షిత ప్రతినిధి:-**



నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో సోమవారం నాడు గంజాయి మాదక ద్రవ్యాల దుష్ప్రావాలను తెలియజేసి వాటి వినియోగాన్ని అరికట్టడానికి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఏర్పాటుచేసిన కళాజాత సమావేశంలో గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. ఇటువంటి రుగ్మతలను రూపుమాపేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం మాదకద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని అందుకే దేశ భవిష్యత్తును కుంగదిషే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాలని. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే ఎన్ పి డిఎస్ యాక్టు లో పేరు నమోదైతే సొసైటీలో ఉనికి కోల్పోతారని సంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడినారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరేలా కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఒట్టే సురేష్, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది ప్రవంతి, పోతరాజు శిరీష గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కాడే ను కలసిన రవియాదవ్..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా నూతనంగా నియమింపబడిన భోర్కాడే హేమంత్ సహదేయోరావు (ఐ.ఏ.ఎస్) ని గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం జోనల్ కమిషనర్ భోర్కాడే హేమంత్ సహదేయోరావు తో సమావేశమై పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, స్వామినాథ్, సురేష్, గడ్డం శ్రీనివాస్, సాయి నందన్ ముదిరాజ్, బుయ్య మల్లేష్ గౌడ్, సురేష్ యాదవ్, ఆర్.జమ్మయ్య, పవన్ మారాజు, శంకర్, ప్రవీణ్ యాదవ్, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బందారం యాదగిరి...

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**



నర్మెట్ట గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా బంధారం యాదగిరిని సంఘం సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నాగిళ్ల చంద్ర శేఖర్ గౌడ్, డైరెక్టర్ గా వడ్లకొండ శ్రీనివాస్, దమక్కపల్లి బాలవ్వ, వీరన్నపేట అంజవ్వలను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ధ్రువీకరిస్తూ నియామక పత్రాన్ని కోపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న నర్మెట గౌడ సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఐక్యతతోనే గౌడ్ అన్నల హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల అధికారులుగా కో-ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ , యాదగిరి, కోఆపరేటివ్ సూపరిండెంట్ వర్మ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో నర్మెట గౌడ సంఘం పాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెల నెరవేర్చే శ్రీ సీతారామాంజనేయ స్వామి

## ఘనబోయిన గణేష్..

## నంగునూరు

**అక్షిత ప్రతినిధి:**

నర్మేట గ్రామం లో జరుగుతున్న శ్రీ చింతల సీతారామస్వామి బ్రహ్మోత్సవాలలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గణేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన చరిత్ర కలిగిన నర్మెట దేవాలయం ఈ దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని కొనియాడారు కోరిన కోరికలు నెరవేర్చే స్వామి శ్రీ చింతల సీతారామాంజనేయ స్వామి అని తెలిపారు. ఈ సీతారాముల దయ కృప గ్రామానికి ఎల్లవేళలా ఉండాలని గ్రామ సుఖసంతోషాలతో మెలగాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖ రియల్ ఎస్టేట్ గణేష్ ను సన్మానించారు.




# మిర్చి కల్లాల యజమాన్యంపై చర్యలు తీసుకోండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మిర్చి కల్లాల వద్ద తొడిమెలను తగులబెడుతూ ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్న మిర్చి కొల్లాల యజమాన్యంపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఈమేరకు సోమవారం ఏనుమాముల సీఐ రాఘవేందర్ కు ఫిర్యాదు చేశారు.బాదితుల ఫిర్యాదుపై స్పందించిన సీఐ రాఘవేందర్ మిర్చి కల్లాల యజమాని పిలిపించి మాట్లాడడంతో పాటు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సయ్యద్ ఇంతియాజ్, ముదుసు నరసింహ, ఈర్ల రాజేందర్, మచ్చర్ల స్టాలిన్, పిట్ట నగేష్, ల్యాగల బిక్షపతి, ఓర్సు అంజయ్య, ఉబిది సారంగం, తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో మరో చారిత్రక ఆధారం లభ్యం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అనేక చారిత్రక ఆధారాలకు ఆలవాలమైన నేలకొండపల్లిలో వెతుకుతున్న కొద్దీ మరిన్ని ఆనవాళ్ళు లభ్యం అవుతున్నాయి. బౌద్ధ స్థూపానికి దగ్గరలోని పొలాలలో భూమి లోపటికి కూరుకుపోయిన నలుపలకల రాతిస్థంభం ఒకటి కొత్త తెలంగాణ చరిత్ర బృందం కో కన్వీనర్ కట్టాశ్రీనివాస్ పసుమర్తి శ్రీనివాస్ పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. భూమిపైన రెండు అడుగుల ఎత్తు అడుగున్నర వెడల్పు ఎనిమిది అంగుళాల మందం వున్న ఒక రాతిఫలకం పైన శాసనాలలో కనిపించే చిహ్నాలు కనిపిస్తున్నాయి. కాకతీయుల కాలంలో శైవానికి సంబంధించిన ఢమరుక చిహ్నం త్రిశూల చిహ్నంతో పాటు సూర్యచంద్రుల చిహ్నాలు వున్నాయి.

# నేలకొండపల్లిలో ఘనంగా బుద్ధుడి జయంతి మహోత్సవం





**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లిలో బుద్ధ పూర్ణిమ 2569 బుద్ధుడి జయంతి మహోత్సవం సందర్భంగా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బుద్ధుడి జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి సెంటర్ నుండి బౌద్ధ స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బౌద్ధ స్థూపం వద్ద బుద్ధ వందనం పంచ శీల చదివి బుద్ధుడి జయంతోత్సవాలను ప్రారంభించారు. అనంతరం బుద్ధుడి జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షతన జరిగిన సభలో బైరి నరేష్ మరియు రెంజర్ల రాజేష్ లు ప్రధాన వక్తలుగా పాల్గొని నేలకొండపల్లి బౌద్ధ స్థూప నిర్వహణ సరిగా చేయక పోవటం ప్రభుత్వ నిర్లక్ష్యమని వచ్చే బుద్ధుడి జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి అభివృద్ధి పనులు చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పని చేయించాలని తెలపగా బైరి నరేష్ బౌద్ధ విధానాల గురించి ఆచరణలో పెట్టాల్సిన బాధ్యతల గురించి రెండు గంటలపాటు బోధించారు. ఈ కార్యక్రమంలో బియస్ ఐ అద్యక్షుడు పెద్ద పాక వెంకట్ అతిథులు జి రాజేశ్వరరావు ఈదయ్య బసవయ్య పత్తి పాటి వెంకటేశ్వర్లు మీసాల రామ్ చందర్ పివి సిద్ధార్థ పాడకంటి రాంబాబు సంపత్ వనం మహేందర్ తదితరులు నిర్వహించారు కార్యక్రమంలో 600 మంది ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సోమవారం కలెక్టరెట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రృజావాణి లో అర్జీలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ద పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని ఒక్కటే సమస్యపై ఆర్జిదారుడు మరల ధరఖాస్తు ఇవ్వకుండా చూడాలని కలెక్టర్అధికారులకి సూచించారు. ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 21దరఖాస్తులు, వివిధ ఎంపిడిఓలకి18దరఖాస్తుల ౦,మున్సిపల్ కమిషనర్లకి 8,పంచాయతీ రాజ్ శాఖ కి డి పి ఓ 4,మిగిలిన 15 వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయని ఆర్జిలను పరిష్కరించాటానికి సంబంధిత అధికారులకు పంపటం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదయ్య, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సీపీ ఓ కిషన్, డి ఈ ఓ అశోక్, డి యమ్ హెచ్ ఓ కోటాచలం, డి ఎ ఓ శ్రీధర్ రెడ్డి,వెల్ఫేర్ అధికారులు శంకర్, దయానంద రాణి, జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, సుపారిటిడెంట్లు సాయిగౌడ్,శ్రీనివాస రాజ్, శ్రీలత రెడ్డి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అన్నమయ్య జయంతి మరియు బుద్ధ పూర్ణిమ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్లలో సాంస్కృతిక కార్యక్రమాలు




**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల లో వేసవి శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థుల కోసం ప్రముఖ తెలుగు పదకవితా పితామహుడు అన్నమయ్య జయంతిని,మరియు బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, జోన్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ,..అన్నమయ్య సంకీర్తనలు సామాన్యుల మనసుకు హత్తుకునేలా ఉండే వినూత్నత కలిగి ఉండటం విశేషం అన్నారు. ఆయన రాసిన సుమారు 32,000 సంకీర్తనలు ప్రజలలో సమానత్వ భావనను, సమాజ మార్పును ప్రేరేపించాయన్నారు. అలాగే బుద్ధుని ఆదర్శాలను అనుసరించి, సహనంతో జీవితాన్ని గడిపితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. అదేవిధంగా సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు గుండా సత్యనారాయణ, సూరిబాబు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, లాయర్ విశ్వనాథం, తక్కెళ్ళపల్లి నాగార్జున ఉపాధ్యాయులు యాదగిరి, నగేష్, నాగమణి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంఘ సేవకులు, మాజీ కౌన్సిలర్ రాంచందర్ జన్మదిన వేడుకలు...

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. మియాపూర్ కు చెందిన ప్రముఖ సంఘ సేవకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు రామచందర్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం మియాపూర్‌లో యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు వారిచే ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, శాలువా తో సత్కరించి పుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్ బండారు వినయ్ ముదిరాజ్ , తాండ్ర రాంచందర్ గౌడ్ ,బండారు శ్రీనివాస్ ముదిరాజ్, యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు శరత్, వినోద్, వంశీ, ప్రవీణ్, నాగసాయి, చిన్న,తులసి,అభిజిత్ ,పవన్ కుమార్,చారి, పవన్,రామ్,యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# నర్సుల పాత్ర వెలకట్టలేనిది

వారి సేవలు మరువలేనివి

– మహేష్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

సమాజంలో నర్సుల పాత్ర వెలకట్టలేనిదనీ, వారి సేవలు మరువలేనివనీ రాష్ట్ర బిజెపి మోర్చా నాయకులు బోయిని మహేష్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ మైనార్టీ మోర్చా నాయకులు ఎండీ.సలీం ఆధ్వర్యంలో నర్సులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని డాక్టర్లను, నర్సులను సత్కరించారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తిని అంకిత భావంతో, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణలో సేవలందిస్తున్న నర్సులందరికీ శతకోటి కృతజ్ఞతలు, వారికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ ను సందర్శించి పలు సమస్యలను గుర్తించి త్రాగునీటి మరియు శానిటేషన్ సమస్యలను పరిష్కరించారు. అలాగే మిగితా సమస్యలను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, బీజేపీ జిల్లా నాయకులు బాబు రెడ్డి, పవన్, దేవేందర్ దాస్, రాజ్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో క్రొవ్వత్తుల ర్యాలీ

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:–**

మాతృభూమిని కాపాడడం కోసం సింధూర యుద్ధంలో పాకిస్తాన్ సైన్యంతో వీర పోరాటం చేసి వీరమరణం పొందిన బంజారా గిరిజన ముద్దుబిడ్డ మురళి నాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ సంత్ సేవాలాల్ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మున్సిపల్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశాన్ని పాకిస్థాన్ మూకల నుండి కాపాడడం కోసం యుద్ధం చేస్తూ వీరమని మరణం పొందిన మురళి నాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. యుద్ధంలో వీరమరణం పొందిన వీరులందరికీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, సేవాలాల్ కమిటీ గౌరవ అధ్యక్షులు ధరావతు జుమ్మిలాల్ నాయక్, అధ్యక్షులు బానోతు రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు కిష్టు నాయక్, మాజీ కౌన్సిలర్ భాస్కర్ నాయక్, ఉపాధ్యక్షులు కుమార్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్,నాయకులు ధరావత్ రామోజీ, దాచేపల్లి వెంకన్న, గిలకత్తుల రాము గౌడ్, గాదరబోయిన లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, పోరెల్ల లక్ష్మయ్య, బేతు సోమయ్య,దుప్పల్లి అబ్బాస్, కందుకూరి విష్ణు, జంపాల బిక్షం, రాపాక సోమేష్,ధరావతు బిక్షం నాయక్, ఉపాధ్యాయులు నాగు నాయక్, లకుపతి నాయక్, వివిధ సంఘ నాయకులు తదితరులు అందరు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ కంటెస్టెంట్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మే 14న గ్రేటర్ వరంగల్ నగరంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ పర్యటించనున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, సిపి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి వెయ్యి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత హోటల్ లతో ఏర్పాట్లను పరిశీలించి. సమర్థంగా నిర్వహించుటకు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

# పోరెడ్డి వెంకట్ రెడ్డిని పరామర్శించిన మంత్రి పొంగులేటి

## రంగమ్మ చిత్రపటానికినివాళు లర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, సత్యం



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మాడ్గులపల్లి మండలం పోరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు పోరెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి పోరెడ్డి రంగమ్మ ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ,బత్తుల లక్ష్మారెడ్డి –బిఎల్ఆర్, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్,సత్యంలు పోరెడ్డిగూడెం గ్రామంలో మృతురాలు పోరెడ్డి రంగమ్మ చిత్రపటానికి పూలవేసి నివాళ్ళర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు పోరెడ్డి వెంకట్ రెడ్డి, పోరెడ్డి నర్సిరెడ్డి పోరెడ్డి గజేంద్ర రెడ్డి లను పరామర్శిం చారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణు గోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జూలకంటి సైదిరెడ్డి, పాముల పాడ్ తాజా మాజీ ఎంపిటిసి యాతం కలింగారెడ్డి,పుల్లెంల నర్సింహా, నరేందర్, ఉపేందర్, తోట సత్తిరెడ్డి, సతీష్, వెంకట్ రెడ్డి, యాదగిరిలతో పాటు చిరుమర్తి, పోరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచులు కూరెళ్ల నాగమణి వెంకటాచారి, పోరెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో స్నూకర్ క్రీడా పోటీలు ప్రారంభం





## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడలో స్నూకర్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీనివాస థియేటర్ ఎదురుగా గల మదర్ స్నూకర్ గేమింగ్ హబ్ నందు క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఐక్యమత్యాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఒత్తిడి నుంచి బయటపడేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడల అభివృద్ధికి మాజీ కౌన్సిలర్ మదర్ చేస్తున్న కృషిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ అన లిస్టు హరీష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంటి పులి వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, స్వామి నాయక్, మదర్, యూసఫ్, బలేమియా, స్నూకర్ ప్లేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాములు చిత్రపటానికి నివాళ్ళర్పించిన బీమ్ సోల్జర్స్ ఫౌండేషన్

**మృతుని కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం**

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు రామయ్య ఇటీవల మృతి చెందిన విషయం విదితమే సోమవారం నిర్వహించిన రామయ్య జ్ఞాపకార్థక కూడిక కార్యక్రమంలో భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వల్లపు దాసు ప్రణవ్, సహాయకార్య దర్శి శ్రీకాంత్, పాల్గొని రామయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5,000 నగదు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు,ముడుపు విజయ్, పాల్వాయి మహేష్, పాల్వాయి ముత్తయ్య, వల్లపుదాసు ప్రణవ్, శ్రీకాంత్, కోటయ్య, యేసు, సతీష్, దేవయ్య,సందీప్, శివమణి,తదితరులు పాల్గొన్నారు.

